RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 104 పేజీలు: 08ఆదివారం28సెప్టెంబర్2025



# గుజరాత్ మోడల్ కాదు

# తెలంగాణ మోడల్

ప్రజా గొంతుక డెస్క్ "కొంతమంది అప్పుడప్పుడు తెలంగాణ ఎక్కడున్నది? తెలంగాణ ఎట్లుంటది? అని అడుగుతున్నరు. వారందరికీ ఇక్కడి నుంచే చెబుతున్నా. తెలంగాణ ఇక్కడే ఉంది.. ఇట్లుంటది తెలంగాణ. ఇదే తెలంగాణ స్ఫూర్తి, తెలంగాణ చైతన్యం, తెలంగాణ భవిష్యత్తు" అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణ గడ్డపై ప్రజలను మోసగించినోళ్లు చరిత్రలో కలిసిపోయారని చెప్పారు. అయినా.. కొంత మంది తామే కారణ జన్ములమని, తమ కుటుంబమే తెలంగాణ అని భావించారని పరోక్షంగా కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చివరికి వారు తెలంగాణ చరిత్రలో నమ్మకద్రోహులుగా నిలిచిపోయారన్నారు. దేశానికి కావాల్సింది గుజరాత్ మోడల్ కాదు.. తెలంగాణ మోడల్. మనమేంటో సత్తా చూపించాలి. నిన్నటివరకు మీరు నిరుద్యోగులు. రేపటి నుంచి ఆఫీసర్లు. అధికారులుగా బాధ్యతగా వ్యవహరించాలి. 4 కోట్ల ప్రజల అభివృద్దే లక్ష్యంగా ఉండాలి" అని గ్రూప్-1 విజేతలనుద్దేశించి సీఎం రేవంత్ అన్నారు.

# మీ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతం కట్..

ప్రజా గొంతుక డెస్క్ తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే మీ జీతాల్లోంచి పది శాతం కట్ చేసి వారి ఖాతాల్లో వేస్తామని గ్రూప్-1 అభ్యర్థులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు సీఎం రేవంత్‌రెడ్డి.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



ప్రజా గొంతుక డెస్క్ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, పేదలు ఆత్మగౌరవంగా బతికేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికీ 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గ్రామాల్లో పనులు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు.




# బీఆర్ఎస్ బాకీ కార్డు ఉద్యమం

ప్రజా గొంతుక డెస్క్ అధికారం కోసం అడ్డమైన హామీలిచ్చి, గద్దెనెక్కిన తర్వాత వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దోఖా చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ కార్డుకు విరుగుడే ఈ 'బాకీ కార్డు' అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన దోఖాకు బదులు తీర్చుకునే సరైన మోకా తెలంగాణ ప్రజలకు వచ్చిందన్నారు. ఏ వర్గానికి కాంగ్రెస్ ఎంత బకాయి పడ్డదో నిలదీసి నిగ్గదీసి అడగడానికే ఈ బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్రస్థాయి నాయకుల నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్డును ఇంటింటికీ తీసుకెళ్తారని చెప్పారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు



# కొడంగల్ రేవంత్ జాగీరా?

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి మీద కొడంగల్ ప్రజలకు కోపం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన్ను ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకొని ఉన్నారని తెలిపారు. తొండలు కూడా గుడ్లు పెట్టని భూములు కొడంగల్లో ఉన్నాయంటూ అల్లుడి ఫ్యాక్టరీ కోసం భూములు తీసుకొని రైతుల పొట్టగొడుతుంటే చూస్తూ ఎలా ఊరుకుంటామని ప్రశ్నించారు. కొడంగల్ ఏమైనా రేవంత్ జాగీరా? రాజువా? అని నిలదీశారు



# తొక్కిసలాట లో31 మంది మృతి

ప్రజా గొంతుక డెస్క్ తమిళగ వెట్రీ కజగం (టీవీకే) అధినేత విజయ్ ర్యాలీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాటలో కనీసం 31 మంది మరణించారు.అయితే ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు గాయపడగా... వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ ఘటనలో 31 మంది మరణించారని తమిళనాడు ఆరోగ్య శాఖ మంత్రి మా సుబ్రమణియన్ తెలిపారు. మృతుల్లో 6 మంది పిల్లలు, 16 మంది మహిళలు కూడా ఉన్నారని చెప్పారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం28సెప్టెంబర్2025



## దుర్గామాతకు ప్రత్యేక పూజలు-

వాకిటి పద్మ అనంత రెడ్డి వలిగొండ ప్రజా గొంతుక మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బీబీవై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరిజిల్లా ఉపాధ్యక్షులు, వలిగొండ మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గ దేవి నవరాత్రులకు కావలిసిన పూజ సమగ్రిని అందించిన దాత వాకిటి పద్మా అనంత రెడ్డిని బీబీవై యూత్ సభ్యులు శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహా, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కొడిత్యాల కరుణాకర్, బుర్ర శ్రీశైలం, ధమారా అంజయ్య, మాటూరి మొగులయ్య, క్యాదరి నరేష్, బాసాని శ్రీనివాస్, జినుకాల బాలనర్సింహా, పోలేపాక నర్సింహా, నల్ల నవీన్, మర్రి ముత్యాలు, రెబ్బాస్ సతీష్, చిలుకమర్రి శ్రీను, ఆకుల మచ్చి, భోగరం ఎలయ్య, మరియు బిబివై యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలస్వామిని అభినందించిన వైరా ఏసిపి రెహామాన్



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన పాగి బాలస్వామిని ఈరోజు వైరా ఏసిపి ఆఫీసులో ఏసిపి రెహామాన్ అభినందించారు. మూడు సంవత్సరాల పాటు వైరా ఏసిపి గా విధులు నిర్వహించిన తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన మధిర ప్రెస్ క్లబ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా ఓణీల వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మంద సత్తయ్య - మరియమ్మ దంపతుల గారాలపట్టి త్రివేష కు ఘనంగా ఓణీల వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి సభ్యులు బానోత్ కొండ హాజరై త్రివేష కు నూతన వస్త్రాలు బహూకరించారు.. ఈ కార్యక్రమంలో బానోత్ హుస్సేన్ అంతోటి రవి ప్రసాద్ మంద హైమావతి వేటూరి అచ్యుత్ పవన్, టైగర్ మంద లక్ష్మి,మనసాక్షి గొంతుక న్యూస్ రిపోర్టర్ మంద అశోక్ దంపతులు, కుటుంబ సభ్యులు బంధువులు త్రివేష స్నేహితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు

### అప్రమత్తంగా ఉండాలి.ఎస్పీ రోహిత్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు,ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశు వులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు.సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## విస్తా కాంప్లెక్స్ లకు చేరిన వర్షపు నీరు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అధికారుల ముందు చూపు లేకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే విస్తా కాంప్లెక్స్ లకు చేరిన వర్షపు నీరు.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రామాలయం చుట్టూ ఉన్న విస్తా కాంప్లెక్స్ వద్దకు వర్షపు నీరు చేరి అన్నదాన సత్రంలో కూడా నీరు రావడం చూస్తుంటే ప్రభుత్వ అధికారులకు ముందు చూపు లేకపోవడం ద్వారా ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా జరిగిందని స్పష్టంగా అర్థం అవుతుంది అని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ విమర్శించారు.ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికల చర్యలు చేపట్టాలని ప్రతి సంవత్సరం ఇలానే జరగటం వల్ల భక్తులు ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ చౌటుపల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బడుగు లక్ష్మయ్య అమృత దశరథ పబ్బతి శేఖర్ గౌడ్ గుర్రం రవీందర్ ఆల్మసిపేట గౌతమ్ కర్నాటి శివ గౌడ్ రవీందర్ చౌట తడకా కోటేష్ దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ

### స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో చీరలపంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముద్దు బిడ్డ తెలంగాణ జాతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 110 వ జయంతిని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయం అయినా సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ పోరాడాలని , బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలల్లో పొందు పరచాలని , బాపూజీ కాంశ్య విగ్రహాలను జిల్లా , మండల , పట్టణ కేంద్రాలలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. మేమెంతో మకాంత రాజకీయ వాటా కోసం పోరాడాలని , రాబోయే స్థానిక సమస్థల ఎన్నికలల్లో మన సత్తా తెలంగాణ వ్యాప్తంగా చాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు , శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి , బిసి జెఎసి నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజీరల నారాయణ , దేవులపల్లి రామస్వామి , బొద్దున బాపూజీ , డీఎస్పీ బోస్ , మోతె రాందాస్, మామిడాల సత్యనారాయణ , అడిచర్ల రాజేశం , పరిష శ్రీనివాస్ , చిప్ప రామస్వామి , ఎనగంటి శ్రీనివాస్, వేముల అశోక్ , విశ్రాంత సంఘం నాయకులు గూడ రాజిరెడ్డి , చొప్పదండి బాపు , బిల్ల రాజయ్య , కె పోచయ్య , ప్రేమ్ రావు తదితరులు పాల్గొన్నారు.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న పరిశుద్ధ మహిళా మణులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ పేరుతో మెడికల్ క్యాంపు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 ( ప్రజా గొంతుక ) ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశ ఆరోగ్య ముఖచిత్రం మార్చే దిశగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో గాజులరామారం డివిజన్లోని శివపురం కాలనీ లో మెడికల్ హెల్త్ సెంటర్ లొ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ రావుల శేషగిరి, లీగల్ కన్వీనర్ శివానంద్ , అధ్యక్షులు సాయినాథ్, కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ ఠాకూర్,శ్రీనివాస్,రేవతి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ బండారి, శివ సాయి హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్, మహేష్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రధర్, క్యాప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష , రఘునాథ్, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంస్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## చదువు మధ్యలో ఆపేసిన వారికి గొప్ప అవకాశం...

యం రామదుర్గారెడ్డి....కమిషనర్ పురపాలక సంఘం హాలియాప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:27 హాలియా మున్సిపాలిటీలోనీ తెలంగాణ ఓపెన్ స్కూల్ అండ్ కాలేజీ హాలియాలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కలదు. కాబట్టి అనివార్య కారణాలవల్ల ఎవరైనా చదువు మధ్యలో ఆపేసిన వారు ఉంటే ఇట్టి తెలంగాణ ఓపెన్ స్కూల్ అండ్ కాలేజీ నందు మళ్ళీ చదువుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. కావున ఆసక్తి గల వారు జాయిన్ కాగలరు లాస్ట్ డేట్ 30.09.2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన ఉద్యమ

# స్ఫూర్తి ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల కలెక్టరేట్.సెప్టెంబర్ 27, శనివారం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడని, స్వాతంత్రోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. రాజకీయరంగంలో వివిధ పదవులలో ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారని, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారు చూపిన సన్మార్గంలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తాలిపేరు ప్రాజెక్ట్ పై కవిత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఉత్తుంగ తరంగ మై
చత్తీష్ గడ్ లో తల్లి ఏరుగా ఉద్బవించి
మా చర్ల తాలిపేరుగా మారి
మా ఆకలి దప్పులు తీర్చే
మా తల్లి తాలిపేరు.నీటి అందాలను, జలపాతాలను
ప్రవాహం యొక్క ప్రతిరూపమై
పర్యాటక కేంద్రంగా మారి...
మనిషికి జలం యొక్క ఆవస్యకతను తెలుపుతూ....అమ్మకడుపులో ఉమ్మనీరుతో పుట్టి
తులసి నీళ్ళలో ప్రాణం పోయేదాకా
మనిషికి నీరే ఆదారం
నీరే సమస్త జీవులకు ప్రాణం
నీరు మనకు ఎంతో పదిలిం
నిర్లక్ష్యం చేస్తే జీవజాలం శిథిలం
జలాన్ని నిత్యం చేస్తే... వృధా తప్పదు అనునిత్యం వృధా
పొదుపు చేయక పోతే నీరు
చివరకు మిగిలేది కన్నీరు
నీరు లేనిదే మీరు లేరు
జలం లేనిదే జగం లేదు.అన్నమై ఆకలి తీర్చిన..
ఓ తల్లీ... భూ గర్బ జలాల ను పెంచి పంట పొలాలకు కొంగు బంగారమైన
మా జీవజాలం “మా తల్లి తాలిపేరు”

బత్తుల.వెంకటేశ్వర్లు, చర్ల
చిత్రం: శ్రీ ఆడెపు ముత్యాలరావు

# శివపార్వతుల కళ్యాణమహోత్సవం

గ్రామ మండల ప్రజలకు పిలుపునిచ్చిన దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 27 :మెదక్ జిల్లా. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం దగ్గర శివపార్వతుల యొక్క కళ్యాణం అంగరంగ నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ శివపార్వతుల కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొనగలరని పిలుపునిచ్చిన శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ సంతోష దంపతుల ఆధ్వర్యంలో జరిగే అన్నదానం స్వీకరించాలని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కళ్యాణానికి ఆహ్వానం పలుకుతున్న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరుతున్నారు.




# గోమారం గ్రామంలో దళితులకు డప్పుల పంపిణీ కార్యక్రమం.



తన సొంత డబ్బులతో పంపిణీ చేసిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 27:మెదక్ జిల్లా.శివంపేట మండలం, గోమారం గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్ ఆధ్వర్యంలో దళితులకు 40 డప్పులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ, యూరియా పంపిణీ విఫలమైందని మండిపడ్డారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కనుమరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భానుప్రసాద్ ను పరామర్శించిన

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) కరీంనగర్ జిల్లా కి చెందిన ఎమ్మెల్సీ భాను ప్రసాద్ మాతృమూర్తి ప్రమీల ఇటీవల మరణించగా శనివారం రోజు హైదరాబాద్ లోని భాను ప్రసాద్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రమీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.






# టీ పొడితో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రం

గజ్వేల్ సెప్టెంబర్ 27 ( ప్రజా గొంతుక )ం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ శిఖరం స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా వినూతంగా టీ పొడిని ఉపయోగించి అత్య అదుతేంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రాన్ని చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు, ఉద్యమ జీవి కొండ లక్ష్మణ్ బాపూజీ అని సేవలను కొనియాడారు.



# ప్రజలు అప్రమంతగా ఉండాలి

సుక్క శ్రీకాంత్‌వలిగొండ ప్రజా గొంతుక గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరుసగా కురుస్తున్న వర్షలకు మండల ప్రజలదరు అప్రమత్తంగా ఉండాలి అని బహుజన సమాజ్ పార్టీ మండల నాయకులు సుక్క శ్రీకాంత్ కోరారు ప్రజలు అవసరమైతేతప్ప బయటకి రావొద్దున్ని కోరారు మూసి ఉదృతగా ప్రవహిస్తుండడంతో అప్రమత్తం గా ఉండాలిసింది గా సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని సూచించారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు జాగ్రతలు తీసుకోవాలి ఇనుప స్థంబాలు పరికరాలకు చిన్న పిల్లల్ని ముట్టుకొనివ్వకూడదు వరదలు వాగులు వద్దకు ప్రజలు వెళ్లకుండదు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి అన్ని కోరారు అధికారులు కూడా పూర్తి అప్రమత్తంగా ఉండాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి అన్నారు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలి అని తెలిపారు



# అక్టోబర్ 6 న చౌటుప్పల్ కు

మందక ృష? మాదిగ రాక – బోయ లింగస్వామి మాదిగఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని బహిరంగంగా హామీ ఇచ్చారు.కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెన్షన్లు పెంచలేదని ఇది.ఇఘోరమైన మోసం అని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్ రెడ్డి చేస్తున్న మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులను అన్యాయం చేస్తున్నారు కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద క ృష? మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ అక్టోబర్ 6వ తేదీన చౌటుప్పల్ వేదిక గా , రామన్నపేట,పోచంపల్లి,సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల చెయూత పెన్షన్ దారుల మాహా సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ముఖ్యఅతిథిగా మందక ృష? మాదిగ హాజరవుతున్నారని తెలిపారు.కావునా ఈ నాలుగు మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు ఈ మహా సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# చిన్న ఇంద్రకీలాద్రిపై వెలిసిన దుర్గమ్మ లలితా త్రిపుర సుందరిదేవిగాదర్శనం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం లో చిన్న ఇంద్రకీలాద్రిపై వెలిసిన దుర్గమ్మ సన్నిధానంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనం ఇస్తున్నారు. ఈ సందర్భంగా లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి విశిష్టతలు వివరనాత్మకంగా వరి?ంచడం జరుగుతుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ అర్చకులు యొక్క ఆశీర్వాదం స్వీకరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ కనక దుర్గమ్మ క ృపకు పాత్రలు కాగలరు.అని దేవాలయ కమిటీ కోరుచున్నారు.

హిందూ పురాణాల ప్రకారం, దుర్గను మొదట మహిషాసురుడిని ఓడించడానికి సృష్టించారు, ఎందుకంటే ఒక స్త్రీ మాత్రమే అతన్ని ఓడించగలదు.ఈ విధంగా ఆమె యుద్ధం మరియు రక్షణ రెండింటికీ సంబంధించినది.ఆమెను తరచుగా అనేక చేతులు కలిగిన.అందమైన స్త్రీగా చిత్రీకరిస్తారు, అని ప్రతితీ సింహం లేదా పులిపై స్వారీ చేస్తూ ఆయుధాలు ధరించి ఉంటుంది.వాయు కాంతి ఆమె చెవులను ఏర్పరచింది. సంధ్యా కాంతి సూర్యోదయ మరియు సూర్యాస్తమయ ఆమె రెండు కనుబొమ్మలను ఏర్పరిచింది. అగ్ని కాంతి ఆమె మూడు కళ్ళను ఏర్పరిచింది. ఈ దేవతల కాంతి నుండి, అలాగే లెక్కలేనన్ని ఇతర దేవతల కాంతి నుండి, దుర్గా దేవి జన్మించింది.ఆమెను దుర్గాదేవి లేదా ‘మహామాయ’ అని పిలుస్తారు,దుర్గమ్మ విశ్వానికి గొప్ప తల్లి. ఆమె దేవతల సమ్మేళన శక్తుల నుండి ఉదవించింది.ప్రతి దేవుడు ఆమెపై ఒక ప్రత్యేకమైన ఆయుధాన్ని ప్రయోగించాడు: విషు?వు తన శక్తివంతమైన సుదర్శన చక్రాన్ని అర్పించాడు.పాండవులు ఆమెను ప్రార్థించారు. రావణుడిపై యుద్ధం చేసే ముందు రాముడు కూడా ఆమె ఆశీస్సులు కోరాడు.

# రంగాధమునిపల్లి గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం రంగాధమునిపల్లి గ్రామంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముద్దు బిడ్డ తెలంగాణ జాతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 110 వ జయంతిని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందఠరేగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయం అయినా సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ పోరాడాలని , బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలల్లో పొందు పరచాలని , బాపూజీ కాంశ్య విగ్రహాలను జిల్లా , మండల , పట్టణ కేంద్రాలలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. మేమెంతో మకాంత రాజకీయ వాటా కోసం పోరాడాలని , రాబోయే స్థానిక సమస్థల ఎన్నికలల్లో మన సత్తా తెలంగాణ వ్యాప్తంగా చాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 28 సెప్టెంబర్ 2025



# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

## ఆధ్వర్యంలో భారతదేశంలో కుల వ్యవస్థ పై సెమినార్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరా: మనదేశంలో కుల వ్యవస్థ సామాజిక ప్రజాస్వామ్యానికి ప్రత్యక్షంగా వ్యతిరేకంగానూ, ఆటంకంగానూ ఉన్నదనీ, రాజకీయ ప్రజాస్వామ్యానికి కూడా పరోక్షంగా వ్యతిరేకంగానూ, ఆటంకంగా ఉన్నదని, కుల వ్యవస్థ మన దేశానికి ప్రత్యేకమైనదని, ప్రపంచంలో ఏ దేశంలోనూ కుల వ్యవస్థలు లేవని, వర? వ్యవస్థ నుండి సంక్రమించిందని, వర? వ్యవస్థ అంటే చాతుర్వర? వ్యవస్థని, బానిస వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య అన్నారు. శనివారం వైరాలో విక్రమ్ భవనంలో, పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో, సత్యశోధకు సమాజ్ ఏర్పడి 152 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం సభను డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సివై పుల్లయ్య హాజరై మాట్లాడుతూ, మనదేశంలో యజమానులుగా మారిన వేతన బానిసలు మిగతా యజమానుల మాదిరిగా కాకుండా బ్రాహ్మణ యజమానిగా, క్షత్రియ యజమానిగా, వైశ్య యజమానిగా, శుద్ర యజమానిగా తేడాలతో ఉంటున్నారని, శూద్రులలో కూడా శూద్ర అగ్రకులాలుగా ఉన్న యజమానులు, వెనుకబడిన మరియు దళిత యజమానులుగా ఉండవలసి వస్తున్నదని ఆయన అన్నారు. వెనుకబడిన కులాలలో, దళిత కులాలలో ఉన్నటువంటి అనేక ఉప కులాల యజమానులు గానే చూడబడుతున్నారని, ఆధునిక కాలంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థలో కూడా మిగతా ప్రపంచానికి మన దేశానికి తేడా ఉన్నదని ఆయన అన్నారు. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమైన వర? వ్యవస్థ ఏర్పడినప్పుడు ప్రారంభ కాలంలో కొంతకాలం విధి నిషేధాలు లేవని కానీ తర్వాత కాలంలో ఏ వర?ం వాడు ఏ పని చేస్తాడు అదే చేయాలని శాశ్వత నిషేధాలు వచ్చాయని దానితోపాటు ఏ వర?ం వారు అదే వర?ం వారితో వివాహ సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని శాశ్వత నిషేధాలు కూడా వచ్చాయని ఆయన అన్నారు. మనదేశంలో దోపిడీ వ్యవస్థలు ఒకదాని స్థానంలో మరొకటి గొప్ప విప్లాత్మక మార్పు ద్వారా కాకుండా రాజీల ద్వారా వచ్చాయని మరణాల మధ్య గాని కులాల మధ్య గాని ఉన్న తేడాలు బద్దలు కాలేదని గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రాతిపదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందని, ఈ దృక్పథంతో మనం కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే షేక్ ఫాతిమాల స్ఫూర్తితో విప్లవ లక్ష్యంతో విజయవంతంగా శక్తి మేరకు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పార్టీ డివిజన్ నాయకులు ఎలదండి బాబు లాలమ్మ, మరియమ్మ, వెంకటరమణ కన్నెగంటి వెంకటి,చంద్రకళ రావేలు సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 14వ డివిజన్ కొత్తగూడెం లో సామూహిక కుంకుమ పూజలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 14వ డివిజన్ కొత్తగూడెం లోని సిపిఐ శాఖ కార్యాలయం ఎదుట సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ. కుంకుమ పూజ దాతలు బడిగె ఉపేందర్, దంతాల నారాయణ,అమరారావు ఉపేందర్ లని తెలిపారు. దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా 5వ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కుంకుమ పూజ దాతలు అన్ని సౌకర్యాలతో సామూహిక కుంకుమ పూజలునిర్వహించగా పూజారి మహిళలతో కుంకుమ పూజ క్రతువును అత్యంత వైభవంగా కన్నుల పండుగగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ ప్రాంత మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని పసుపు కుంకుమలతో ధూప దీప నైవేద్యాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు.అనంతరం కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమం లో డివిజన్ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి అమ్మవారిక కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాకనబోయిన. నాగేశ్వరావు.చింతకాయల లక్ష్మినారాయణ.షేక్.లాల్ బెంట్,పర్వత సైదులు,పగడాల వెంకటేశ్వర్లు, లింగనబోయిన రాములు,పర్వత నాగయ్య, భూమా రామ్మూర్తి,జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు,లక్క రేణుక.అమరార పు, వెంకటమ్మ,రామానుజం లాలమ్మ, మకనబోయిన పార్వతి,అమరారపు సుశీల, చింతకాయల పద్మ,రావుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# మహా కుంకుమ పూజ మరియు అన్న ప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ గుడి కోట ఆలయ కమిటీ మరియు చండి పరివార్ సంయుక్త కార్యనిర్వహణలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీమహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు మునుగోటి సాయి సుధీర్ శర్మ, మంగోలి సతీష్ శర్మల ఆధ్వర్యంలో సుమారు 500 మంది మాతలచే సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన సుమారు 4000 మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గుడికోట ఆలయ కమిటీ సభ్యులు మరియు చండి పరివార్ సభ్యులు దీక్ష పరులు, మాతలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ మోర హనుమన్లు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మారుమూల గ్రామంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి రాజకీయాలలో అత్యున్నత పదవులను అందుకున్నారని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ఉద్యమ సమయంలో వారి సొంత ఆస్తులను కూడా ఉద్యమానికి అందించారని పద్మశాలి ముద్దుబిడ్డగా ఆ మహానుభావుడి అడుగుజాడల్లో నడవాలని బాపూజీ భావజాలంలో భాగంగా సంఘటితం ఐకమత్యమే లక్ష్యంగా ముందు ముందు పద్మశాలి బిడ్డలు రాజకీయంగా సమాజంలో ఉన్నత పదవులను అందుకోవాలని సందేశం అందించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ , ప్రధాన కార్యదర్శి కడకుంట నరేష్, కోశాధికారి ఆడెపు నరసయ్య, యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడేపురాజీవ్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, కార్యదర్శి అనుమల్ల చంద్రతేజ, పోపా సంఘం అధ్యక్షులు దాసరి రామస్వామి, ఉపాధ్యక్షులు మాచర్ల స్వప్న, కోశాధికారి దాసరి కృష్ణ హరి, అష్టమవాడ పెద్దలు గూడూరు పొట్టయ్య, శ్రీరాముల వెంకటస్వామి, సామల సత్యనారాయణ, జిల్లా సంఘం కోశాధికారి తుమ్మ రాజేశం, మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, గాజెంగి అశోక్,మేకల కాంతారావు, బొమ్మకంటి రాం గోపాల్, హనుమాన్ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్, మచ్చ శేఖర్, గుట్ట సత్యనారాయణ, శ్రీపతి లక్ష్మీనారాయణ, దేవనపల్లి సురేందర్, అష్టమ వాడ పెద్దలు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలుఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు, తెలంగాణ ఉద్యమ నిర్మాత, పద్మశాలి పితామహుడు కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను అచ్చంపేటలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి శకుంతల ఆధ్వర్యంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఈ వేడుకలు జరిగాయి.పద్మశాలి కుల బంధువులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు, దేశ స్వాతంత్ర సమరంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి దశ ఉద్యమంలో బాపూజీ ముందుండి పోరాటం సాగించారని గుర్తు చేశారు. 1969లో తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తిత్వం బాపూజీదని ప్రశంసించారు.జలదృశ్య ప్రాంతంలో ఉన్న తన స్వగృహాన్ని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని వక్తలు స్మరించారు. అచ్చంపేటలో బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. యువత బాపూజీ చూపిన మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. బాపూజీ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, పులిజాల యాదగిరి, వనం పర్వతాలు, దాసప్రతి శకుంతల, సత్యనారాయణ, ధనరాజ్, నర్సింహ, మల్లికార్జున్, రమేష్, భానుప్రసాద్, సుధాకర్, సైదులు, శ్రీనివాసులు, సాయిబాబు, వెంకట్, మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చింతల్ రాయల్ డిగ్రీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ ఏడవ రోజు సందర్భంగా ఆట పాటలతో హోరెత్తించారు. ప్రకృతి నుంచి లభించిన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉయ్యాల లాగా ఊగుతూ బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు. అనంతరం నీటిలో వాటిని నిమజ్జనం చేశారు.అందంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి. రమేష్ బాబు,ఎన్. వెంకట్ రెడ్డి,సిహెచ్.గోవిందరెడ్డి, కే. రామకృష్ణ, జై శంకర్ గౌడ్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.



## పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులకు

# సాంకేతిక పరిజ్ఞానం అవసరం..

ఎమ్మెల్యే సునీతా రెడ్డి.. ప్రజా గొంతుక/హత్నూర సెప్టెంబర్ 27// ప్రస్తుత పోటీ ప్రపంచంలోరాణించాలంటే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని అన్నారు. శనివారం హత్నూర మండల కేంద్రంలోని ఆర్ ఐ టి ఐ లో ఏర్పాటు చేసిన నూతన అడ్వాన్స్ సాంకేతిక కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మోడ్రన్ టెక్నాలజీ అంది పుచ్చుకునేందుకు ప్రభుత్వం ఏ టి సి లను ఏర్పాటు చేసిందని ఆమె సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ పెంచుకోవాలంటే ఇది చక్కటి అవకాశం అని ఆమె తెలిపారు.రాబోయే కాలంలో విద్యార్థులకు పోటీ ప్రపంచంలో ఎదిగేందుకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.కావున విద్యార్థులు ఈ చక్కటి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి టీజీ ఐఐ సి డిప్యూటీ జోనల్ మేనేజర్ ప్రభావతి. ఐ టి ఐ ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణా గౌడ్, వీరేశం గౌడ్,జగదీష్, రామచంద్రా రెడ్డి,సురేందర్ రెడ్డి,ఆగమయ్య,లక్ష్మీనారాయణ, పండుగ రవి కుమార్. కళాశాల ఉపాధ్యాయులు సిబ్బందిత కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సఫాయి కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 27 / కొత్తగూడెం: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సెప్టెంబర్ 29 మరియు 30, 2025 తేదీలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.భారత ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జల శక్తి మంత్రిత్వ శాఖ, మరియు మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాలు, అలాగే చైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ మరియు డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఎఎస్ సూచనల మేరకు, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు సింగరేణి వ్యాప్తంగా 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా "సఫాయి సురక్ష శిబిర్" నినాదంతో అన్ని ఏరియా ఆసుపత్రులలో వివిధ తేదీల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా, కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాలలోని సఫాయి కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఈ నెల 29.09.2025 మరియు 30.09.2025 తేదీలలో శిబిరం ఏర్పాటు చేసినట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు.కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాలోని రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. వైద్య పరీక్షలకు వచ్చే వారు రక్త పరీక్షల నిమిత్తం ఆయా తేదీలలో ఉదయం 8:00 గంటలలోపు ఆసుపత్రికి చేరుకోవాలని సూచించారు.

# బతుకమ్మ ఘాట్లలో సౌకర్యాలు కల్పించండి

బస్తి, గ్రామ కూడళ్లల్లో విద్యుత్, పారిశుద్ధ్యం మెరుగుపర్చాలిఅధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 27 కొత్తగూడెం : బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువులు, నదులు, కాల్వలకు సంబంధించిన బతుకమ్మ ఘాట్లలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామపంచాయతీ, పోలీసు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఆయన ఫోన్లో తగుసూచనలు, సలహాలు అందించారు. ఘాట్లలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా అత్యవసర నిర్మాణాలు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశించారు. పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని. బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. బతుకమ్మ ఆటలు ఆడే గ్రామ, బస్తి సెంటర్లలో, దుర్గామాత మంటపాలు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్, పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులొచ్చినా చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని ముర్రేడు వాగు ప్రధాన బతుకమ్మ ఘాట్ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో పనులు పూర్తవుతాయని కూనంనేని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కామారెడ్డి జిల్లాలో పర్యటన



కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి గౌరవ శ్రీ జస్టిస్ నర్సింగరావు నందికొండ నేడు కామారెడ్డి జిల్లా న్యాయస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ సి హెచ్. వి. వి. వరప్రసాద్ జిల్లా న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది గౌరవనీయ హైకోర్టు న్యాయమూర్తి. ఘన స్వాగతం పలికారు.మొదట వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో గౌరవనీయ న్యాయమూర్తి.స్వయంగా మొక్క నాటగా, ఆయన వెంట జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, ఐ.ఏ.ఎస్., జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గారు, ఏ.ఎస్.పీ. చైతన్య. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కామారెడ్డి కార్యదర్శి మిస్ టీ. నాగరాణి. సీనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి డాక్టర్ సూర సుమలత గారు, ప్రథమ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కే. సుధాకర్ గారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. దీక్ష. మరియు జూనియర్ సివిల్ జడ్జి వినీల్ కుమార్ (బిచ్కుంద), శ్రీమతి సుష్మ (యెల్లారెడ్డి), మిస్ భార్గవి (బాన్సువాడ) జిల్లా అటవీ అధికారి శ్రీమతి నిఖిత. మొక్కలు నాటారుతరువాత గౌరవ హైకోర్టు న్యాయమూర్తి గారు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కామారెడ్డి శాఖ మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. దీక్ష గారు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ నర్సింగరావు నందికొండ ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ సి హెచ్ వి. వి.. వరప్రసాద్ మొక్కను సమర్పించారు. వేదికపై జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అటవీ అధికారి నిఖిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేశ్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభను ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ %జ.ఎ. ఎ. =. =%. వరప్రసాద్ గారు మరియు గౌరవ శ్రీ జస్టిస్ నర్సింగరావు నందికొండ గారిని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం జరిగిన సత్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడ్వకేట్ / గవర్నమెంట్ ప్లీడర్ కె. శ్యామ్ గోపాల్ రావు మరియు కామారెడ్డి బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ నీలా బాలచంద్ర గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేసి, పండ్లు మరియు రిఫ్రెష్‌మెంట్స్ పంపిణీ చేశారు. ఈ సభ లో ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడే పుణ్యకార్యం అని, ముఖ్యంగా థాలసీమియా బాధిత చిన్నారులకు ఇది ఎంతో మేలు చేస్తుందని, తానూ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడినని గౌరవ హైకోర్ట్ న్యాయమూర్తి గారు తన ప్రసంగంలో పేర్కొన్నారు.తదనంతరం గౌరవ న్యాయమూర్తి గారు జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ గారిని, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గారిని వాళ్ల పని తీరు మెచ్చి సత్కరించారు. ఆపై జిల్లా లోని న్యాయమూర్తులతో సమావేశమై జుడీషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కోర్టు భవనాన్ని సందర్శించి, కామారెడ్డి జిల్లా కోర్టుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని ప్రత్యక్షంగా పరిశీలించారు.



# కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా కొండా లక్ష్మణ్ జయంతి

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ శనివారం జిల్లా కేంద్రంలోని సి ఎస్ ఐ.చర్చి ఎదురుగా గల కొండ లక్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కొండ లక్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండ లక్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయ నేత అని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని అని ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆయన చూపిన పోరాటపటిమ నేటితనానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నాగరాజు, ఆజాద్, వినోద్, పవన్, జీవన్, శాంతయ్య, నరేష్, టీనగోస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు షేర్ల రాములు, లక్మి నర్సింలు, చాట్ల రాజేశ్వర్, సబ్బాని హరి, అవధూత నరేందర్ జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మరొక ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్




తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగర్ విజయవాడలో తెలంగాణ నుండి మేనం శ్యామ్ తో పాటు మరో ముగ్గురికి అవార్డులు ప్రజా గొంతుక న్యూస్/ విజయవాడ/హైదరాబాద్/క్రైమ్ బ్యూరో చీఫ్ రిపోర్టర్ పెల్లి మెల్లి సురేష్..డాక్టర్ ధనాశి ఉషారాణి సంకల్పంతో తెలుగు భాష కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో విశేషమైన ఆయా రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించండి అవార్డులు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని డాక్టర్లు లాయర్లు సినీ ప్రముఖులకు, సీనియర్ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నాలుగు అవార్డులుఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో నలుగురు జర్నలిస్టులను గుర్తించి ఉత్తమ జర్నలిస్టు అవార్డులతో పాటు మెమొంటో కూడా అందజేశారు. ప్రజల కష్ట సుఖాలను దృష్టిలో ఉంచుకొని సమాజసేవపై ప్రేమ కురిపించే నలుగురు ఉత్తమ జర్నలిస్టులు ఎంపిక చేయడం జరిగింది అందులో ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్ కి ఉత్తమ జర్నలిస్టు అవార్డుతోపాటు మెమొంటే కూడా ప్రధానం చేశారు. అదేవిధంగా జర్నలిజంలో ఒక లెజెండరీ అయినా ఆనం చిన్ని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బాపట్ల కృష్ణమోహన్ తో పాటు కరీంనగర్ కు చెందిన మరో జర్నలిస్టు కూడా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మేనం శ్యామ్ మాట్లాడుతూ ఒక జర్నలిస్ట్ కు కావాల్సింది గుర్తింపు అతి ముఖ్యమైనది ఇటువంటి ప్రోగ్రాం చేస్తూ జర్నలిస్టులను ఎంకరేజ్ చేస్తున్న డాక్టర్ ఉషారాణి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదే విధంగా తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంపాదకీయులు ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిజం అనేది డబ్బులు సంపాదించుకోవడానికి చాలామంది వస్తుంటారు కానీ పేద ప్రజల వైపున ఎన్ని కేసులు అయినా కొట్లాడి ముందుకు వెళ్తున్నాము ఇంతకుముందు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అతిపెద్ద కార్యక్రమంలో కూడా నాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు లభించడం ఇది రెండవ ఉత్తమ జర్నలిస్టు అవార్డు మళ్లీ అందులో విజయవాడలోనే లభించడం ఆ కనకదుర్గమ్మ సాక్షిగా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మరింత ముందుకు వెళ్లి పేద ప్రజల వైపునే మా జర్నలిజం ఉంటది ప్రజా వాయిస్ ఉంటది, ఇంత గొప్ప అవకాశం ఇస్తున్న నా తెలంగాణ ప్రజలతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా డాక్టర్ ఉషారాణి ఇంత పెద్ద ప్రోగ్రామ్స్ చేపట్టడం అందులో ఒక గవర్నమెంట్ ఎంప్లాయ్ అయ్యుండి కూడా చంద్రగిరి నియోజకవర్గం చిత్తూరు జిల్లాలో పుట్టిన ఉషారాణి పంచలంచలుగా ఎదుగుకుంటూ అందరికీ ప్రోత్సాహం కల్పించుకుంటూ ఇంకా ముందు వరుసలోకి వెళ్లాలని మనస్ఫూర్తిగా ప్రజా వాయిస్ కోరుకుంటుంది అని తెలియజేశారు

# బీసీలకు 42 రిజర్వేషన్లు హర్షణీయం కాంగ్రెస్ నాయకులు. అంకన్న గారి నాగరాజు గౌడ్



జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ కామారెడ్డి/బీబీపేట్,ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి కరుణాకర్ సెప్టెంబర్బీ28 రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి జీవో జారీ చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో42%రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ప్రజా పాలనకు నిదర్శనమన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న సంకల్పం రిజర్వేషన్లతో నెరవేరనుందన్నారు.అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం బిసి రిజర్వేషన్లు అమలు కోసం అహర్నిశలు కృషి చేసారన్నారు . లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అమలు చేసేందుకు కృషి చేసిందన్నారు రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన, రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చిందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా కులగణన చేపట్టి బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు.బిసి సమాజం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# దళిత రత్న అవార్డు 2025 గ్రహీత సీనియర్ జర్నలిస్టు బొల్లెపాక రాజేష్



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు 2025లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించే దళిత రత్న అవార్డు ఈసారి హన్మకొండ జిల్లా తాటికాయల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ఎడిటర్, తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్ కి దక్కింది. శనివారం హైదరాబాద్ టూరిజం ప్లాజాలో జరిగిన వేడుకలో ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా రాజేష్ అవార్డును స్వీకరించారు. అవార్డు స్వీకరించిన అనంతరం రాజేష్ స్పందిస్తూ ఈ గౌరవం నాకు మాత్రమే కాదు, జర్నలిజం రంగంలో అణగారిన వర్గాల కోసం కలం పట్టిన ప్రతి దళిత పాత్రికేయుడికి దక్కిన గుర్తింపు. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ముందుకు సాగుతూ, పేదల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు నా జర్నలిస్టు జీవితం మరింత అంకితం చేస్తాను అని తెలిపారు.కార్యక్రమంలో మైస ఉపేందర్, బూర్గుల నాగేందర్, వీరేందర్ మాదిగతో పాటు దళిత సంఘాల నాయకులు రమేష్, సుమన్, నిర్మల్, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రంలో 92వ ర్యాంకుతో 'డీపీఓ' పోస్ట్ సాధించిన భాగం నిఖిల రామచంద్ర



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామ వాసి భాగం రాము గీతాదేవి ల కుమార్తె(భాగం నారాయణరావు నిర్మలాదేవి మనవరాలు) భాగం నిఖిల గ్రూప్ వన్ లో సత్తా చాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) పోస్ట్ సాధించింది. మొదటి మొదటి నుండి చదువుల్లో రారాణి గానే నిలిచింది. పదవ తరగతి వరకు డీఏవి పబ్లిక్ స్కూల్లో చదివి విజయవాడ (గొల్లపూడి) నారాయణ జూనియర్ కాలేజీలో 98% మార్కులతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది. నారాయణ ఐఏఎస్ అకాడమీలో 90% మార్కులతో కాలేజ్ టాపర్ గా డిగ్రీ పట్టా అందుకుంది. దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన నిఖిల యుజిసి నెట్ రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించారు. తాజాగా వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో స్టేట్ 92వ ర్యాంకు సాధించి డీపీఓ పోస్ట్ సాధించారు. ఆమె విజయం పట్ల గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు భాగం పాపారావు భాగం నిఖిల డిపిఓ పోస్ట్ సాధించటం గోవిందాపురం ఏ గ్రామానికి గర్వకారణం అని అన్నారు. గ్రామస్తులు మండల అధికారులు అభినందనలు తెలిపారు.



# దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మహాదేవపురం గ్రామంలో విజయదశమి సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ తల్లి విగ్రహాన్ని సందర్శించి ఆశీర్వాదం తీసుకున్న మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ రంగస్థల కళాకారుల గౌరవాధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ పుతుంబాక డా సుభాష్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంశీకృష్ణ ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్షులు మురళి గ్యారా భట్టా రాజు కళ్యాణ్ చెరుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం28సెప్టెంబర్2025




## డాక్టర్ బాలు ను అభినందించిన

### హై కోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు అభినందించి,సన్మానించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం,తలసేమియా వ్యాధితో బాధడుతున్న చిన్నారుల కోసం రెండు సంవత్సరాలలో ఐదువేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను అభినందించి,సన్మానించడం జరిగింది. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి నాగరాణి, సూపర్ఇండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి లకు డాక్టర్ బాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలకు కాపాడడానికి మరింతగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్యఫిడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సంయుక్తంగాకృషి చేస్తామని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న రక్తదాతలకు,సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వలక్ష్యం

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి హవెలి ఘన్పూర్ సెప్టెంబర్ 27) శనివారం హవేలి ఘనపురం మండల పరిధిలో నూతనంగా రూ 43 కోట్లతో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ (ఏటిసి) ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. యువతకు నైపుణ్యంతో పాటు





నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నాగరాజు టీజీఐఐసి జోన్ మేనేజర్ శ్రీవాణి ఏటీసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న జగిత్యాల సిఐ కరుణాకర్

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విజయదుర్గ సేవాసమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో శనివారం పంచమి ఆరవ రోజు నా జగిత్యాల సిఐ కరుణాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారు భక్తులకుశ్రీ కాత్యాయని రూపం లో దర్శనం ఇచ్చారు. స్థాపిత దేవతల పూజ,మహాపూజ,మహా అభిషేకం మంత్రపుష్పం తీర్థ ప్రసాద మంత్రపుష్పం,వితరణ, నైవేద్యము బెల్లం,పులిహెూర, హారతి మంత్రపుష్పం తీర్థప్రసాదం, సమర్పించారు. పూజలు, అనంతరం అమ్మవారికి మంగళహారతి,తీర్థ ప్రసాదలు,సమర్పించారు కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పిల్లలు పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పాశం నరసింహారావుని సన్మానించిన దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ గొనెమోని శివశంకర్ ముదిరాజ్

మత్స్యకారుల రాష్ట్ర సెక్రెటరీ పాశం నరసింహారావుకి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా సన్మానం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల గ్రామం జన్నగూడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మత్స్యకారుల రాష్ట్ర సెక్రెటరీ నరసింహారావు రావడంతో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోనెముని శివ శంకర ముదిరాజ్, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ మాట్లాడుతూ నరసింహారావు పై ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మత్స్యకారుల పట్ల ప్రతి విషయంలో న్యాయం జరిగే విధంగా ఆ భగవంతుడు ఆశీస్సులు అందజేయాలని కోరారు అలాగే ఉన్నత పదవులకు సైతం వెళ్లాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిట్టల శ్రీశైలం ఉప్పునూతల యాదయ్య పంతులు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, మునగని నవీన్, ఎరుకల సహదేవ్ లాలయ్య, తుల సురేష్ గౌడ్, కందికంటి బాబు, గొనెముని శ్రీకాంత్, దొండ శ్రీశైలం మరియు భక్తులు పాల్గొనడం జరిగింది







## ఐటిఐ లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లనుప్రారంభించినకార్పొరేటర్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 27 రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ కాలనీ లో ఉన్న ప్రభుత్వ ఐటిఐ లో నూతన కోర్సులు,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో వేదపండితులు,వేదమంత్రాలతో పలు పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది. అనంతరం సిఎన్సి మెషిన్ ను ఆన్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఐటిఐ ఆవరణలో టాటా సంస్థ ఆధ్వర్యంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పెట్టారు ఏటీసీ లో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను తెలుసుకున్నారు. ప్రధానంగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆరు కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్,అడ్వాన్స్ సిఎంసి మిషన్,ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ రోబోటిక్,ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్స్,బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ కోర్స్,వడ్డువేరు ఉత్పత్తుల రంగంలో ఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మతులు అంశాల్లో కోర్సులు ప్రవేశపెట్టారని తెలిపారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఈ కోర్సులు చేయడానికి అర్హులని తెలిపారు. ప్రతి సంవత్సరం పైన పేర్కొన 6 కోర్సుల్లో 240 మంది విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ వీరమల్లేష్,ఐటిఐ సిబ్బంది,విద్యార్థులు.

## దుమ్ముగూడెం మండలంలో భారీ వర్షం

పొంగిన వాగులు, చెరువులుప్రజలను అప్రమత్తం చేసిన అధికార యంత్రాంగంప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు వాగులు, చెరువులు, అలుగులు పొంగి పొర్లినాయి. దీంతో మండలంలోని



పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అదేవిధంగా ఎగువన కురిసిన భారీ వర్షాలకు గోదావరి వరద పెరగడంతో తూరుబాక వద్ద చర్ల- భద్రాచలం ప్రధాన రహదారిపై నీరు చేరడంతో రాకపోకలు నిలిచాయి. లక్ష్మీనగరం శివారులోని బుర్రవేముల గ్రామం వద్ద, మారాయి గూడెం వద్ద పెద్ద చెరువు నిండి అలుగు పారడంతో ప్రధాన రహదారిపై నీరు చేరింది. కే లక్ష్మీపురం గ్రామం వద్ద గుబ్బలిమంగి వాగు, పర్ణశాలలోని సీతవాగు లు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పర్ణశాల తో పాటుగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోగా నార చీరల ప్రాంతం పూర్తిగా నీట మునిగింది. ఈ విధంగా వాగులు పొంగి ప్రధాన రహదారుల మీదుగా నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో, రాకపోకలు నిలిచిపోగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మండల అధికార యంత్రాంగం సకాలంలో స్పందించి పొంగిపొల్లిన వాగులను చెరువులను పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేసింది. అదేవిధంగా శనివారం సాయంత్రానికి గోదావరి తగ్గుముఖం పట్టి, రహదారులపై చేరిన వరద నీరు తగ్గడంతో మండల ప్రజలకు కాస్త ఉపశమనం కలిగినా..... ఎగువన కురిసిన భారీ వర్షాలకు ఎగువ నుంచి వచ్చే వరద వల్ల ఆదివారం మరల గోదావరి పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఘనంగా .. కుంకుమార్చన

ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 27) మండల కేంద్రం పాపన్నపేటలో నీలగైనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం వద్ద ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేపట్టారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## అచ్చంపేటలో గువ్వల బాలరాజుసుడిగాలిపర్యటన

ప్రజలతో ఆత్మీయ సంభాషణలు, దివ్యాంగులకు ఘన సన్మానం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో శనివారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు గువ్వల బాలరాజు సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఉదయం పట్టణానికి చేరుకున్న ఆయన మొదట స్థానిక కార్యకర్తలతో సమావేశమై పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. అనంతరం పట్టణంలోని వివిధ దుర్గామాత మండపాలు సందర్శించి భక్తులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మండపంలో భక్తులను ఆప్యాయంగా పలకరించిన బాలరాజును చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ దళిత మోర్చా, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే బాలరాజు ప్రత్యేకంగా దివ్యాంగులను ఘనంగా సన్మానం చేశారు. వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి, వారి సమస్యలను తెలుసుకున్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాలరాజుతో పాటు దళిత, గిరిజన మోర్చా నాయకులు కూడా పాల్గొన్నారు. తరువాత లింగాల చౌరస్తా వద్దకు వెళ్లిన బాలరాజు అక్కడ ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలసి చాయ్ తాగుతూ ఆత్మీయంగా చర్చించారు. ఈ "ఛాయ్ పే చర్చ"లో పట్టణ అభివృద్ధి, స్థానిక సమస్యలపై సాన్నిహితంగా మాట్లాడారు. ప్రజలు, కార్యకర్తలు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాలరాజు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో బాలరాజు ఎక్కడికెళ్లినా ప్రజలు ఆయనను ఆప్యాయంగా ఆహ్వానించారు. ఆయనతో కలసి ఫోటోలు దిగేందుకు యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజలతో కలిసిపోతూ, వారిని నోరోరా పలకరించడం చూసి అందరూ సంతోషం వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు సాధారణ ప్రజలతో కలసి తిరగడం, వారి సమస్యలను వినడం, ఆత్మీయంగా చర్చించడం చూసి స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ సుడిగాలి పర్యటనతో పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సమితి చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) శనివారం రోజున చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భమున బాపూజీ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సమితి వారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ ప్రాంతము నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా డిప్యూటీ స్పీకర్గా పనిచేస్తూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేసిన మహా నాయకుడు చేతురొత్తులు కుల వృత్తుల వారలకు సహకార సంఘాలను నెలకొల్పి సంఘాల అభివృద్ధి కోసం పనిచేసిన సహకార దీప్తికకొండా లక్ష్మణ్ బాబూజీ కి భారతరత్న ఇవ్వాలని భారత ప్రభుత్వాన్ని కోరుచున్నాము. సహకార సంఘాలను పటిష్టం చేసి కుల వృత్తుల వాళ్లకు చేతురుతుల వాళ్లకు పని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుచున్నాము చిన్న కొండూరు,భువనగిరి నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యే ఎన్నికై ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేసిన కృషివలుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అనునిత్యం పోరాటాలు చేసినటువంటి మహానాయకుడు వారి ఆశలను అనుగుణంగా నేటి యువతరం పని చేయాలని వారి ఆశయాలను నెరవేర్చాలని మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్,బాపూజీ సేవా సమితి అధ్యక్షులు,మండల టిడిపి అధ్యక్షులు శ్రీ బడుగు లక్ష్మయ్య కొనియాడినారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల ఎక్స్ ఎంపీపీ చిక్క నరసింహ చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి గోశిక కరుణాకర్ గారు చేనేత సంఘం మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్ దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఘోషిక నరసింహ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోషిక వినయ్ అమృతం దశరథ బడుగు శ్రీరాములు టిడిపి మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ కార్యనిర్వాక కార్యదర్శి తడక కోటేశ్వర్ గుర్రం నరసింహ బడుగు జయప్రకాష్ గోశిక బాలరాజు గోశిక ధనంజయ గోశిక ప్రభాకర్ పబ్బతి శేఖర్ గౌడ్, కందగట్ల మధు చౌట దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నేడు కందుకూరుకి సీఎం రాక

ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం: కేవల్ఆర్ మీరా?న్ పేటలో ఫ్యూచర్ సిటీలో.. సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ శిలాపథకం ఆవిష్కరణ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరా?న్ పేటలో ఫ్యూచర్ సిటిలో భూమిపూజ, శిలాఫలకం ఆవిష్కరణకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు మహేశ్వరం నియోజకవర్గం



కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రేపు ముఖ్యమంత్రి పాల్గొనే స్థలాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. మామిడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారు సహా కాంగ్రెస్ నాయకులు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరం మార్చుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.



## స్థానిక ఎన్నికల్లో సిపిఎం సత్తాచాటుతాం

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటుతామని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం శనివారం నిర్వహించిన మాస్ లైన్ కార్యక్రమం లో భాగంగా ప్రజా సమస్యల అధ్యయనం, పరిష్కారం కోసం, దుమ్ముగూడెం మండలంలో ప్రధాన రహదారి మరమ్మతుల కోసం జరుగుతున్న పాదయాత్రని జయప్రదం చేయాలని కోరుతూ దుమ్ముగూడెం, పెద్దనల్లబెల్లి, గౌరారం, పెద్దబండిరేవు, ముల్కనాపల్లి, జిన్నెల గూడెం ప్రాంతాలలో యలమంచి వంశీకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారి మరమతుల కోసం జరుగుతున్న పాదయాత్రను ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అవ్వటం వల్లనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఎర్రజెండా ఎప్పుడూ ప్రజల పక్షం నిలబడి పోరాటం చేస్తుంది అని అన్నారు. న్యాయబద్ధంగా మనకు రావాల్సిన పథకాలు అమలులో మరియు అభివృద్ధి కోసం జరిగే పనుల నిర్మాణంలో కమీషన్లు బొక్కి తమ స్వప్రయోజనాలే ప్రజల ఎజెండాగా అమలు చేస్తూ ఎన్నికల సమయంలో ప్రజలను కొనవచ్చు అనే ధీమాతో డబ్బు మూటలు తప్పించి, కనీస నైతిక విలువలు లేని రాజకీయ బ్రోకర్లు, రాజకీయ వ్యభిచారులు పట్ల అప్రమత్తంగా ఉండవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఎం సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి శ్రీనుబాబు, సరియం కోటేశ్వరరావు, సోయం వీర్రాజు, పాయం హరిబాబు, బైరెడ్డి సతీష్, రాజేష్, దల్లి వేణు, బర్రి నరసింహారావు, చుక్క గణేష్ రెడ్డి, యాకోబు రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## రేబిస్ వ్యాధి పట్లఅప్రమత్తతఅవసరం

–డాక్టర్ నరేష్ మామిడి వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతి వైద్య నిపుణులుడాక్టర్ నరేష్ మామిడి అన్నారు. సెప్టెంబర్ 28న వరల్డ్ రేబిస్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో అత్యంత ప్రమాకరమైన వ్యాధి రేబీస్ అన్నారు. వీధి, పెంపుడు కుక్కలకు రేబిస్ నిరోధక వ్యాక్సిన్ వేయించాలని పేర్కొన్నారు. కుక్కలు, ఇతర జంతువులు కొరికినా, గీరినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలకు రేబిస్ నివారణ గురించి తెలిపేందుకే అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. పిల్లి, కోతి కరిచినా కూడా రేబిస్ వ్యాధి రావచ్చని నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ యాదవ్, బయ్య దయాకర్ యాదవ్, ఆసుపత్రి సిబ్బంది నాగరాజు, రియాజ్, నజీర్, చైతన్య, పవన్, సాయి, మాధురి, వంశీ, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగాతెలంగాణ భవన్ లోకొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

– బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక ): తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా తెలంగాణ భవన్ లో వారి చిత్ర పటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూధనా చారి, మాజీ మంత్రులు హరీష్ రావు, మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులతో పాటు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం బురెడ్డిపల్లి గ్రామానికి చెందిన డా.కురువ విజయ్ కుమార్లు పాల్గొన్నారు.

## ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్తి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో శనివారం అట్లా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆడపడుచులు బతుకమ్మలను ముద్దుగా పేర్చి కోలాటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ ఘనంగా జరుపుకున్నారు అనంతరం బతుకమ్మలను నిమజ్జనం నిర్వహించారు



## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 27) :హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన మంద జంపయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తమ మంద సురేష్ 2005 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు ఇంటికి చేరుకొని వారి తండ్రికి నివాళులు అర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపి 25000 రూపాయలు అర్థిక సహాయాన్ని తమ కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు గత ఏడు సంవత్సరాలనుండి తమతో పాటు చదువుకున్న 2004-05 పదవ తరగతి బ్యాచ్ మిత్రుల కుటుంబంలో ఎలాంటి ఆపద వచ్చిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ బాసటగా నిలుస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్ కుమార్, రంగు రాజేష్, కోగిల సుమన్, పైండ్ల భాను, మోరె సుమన్, కోగిల తిరుపతి, బైని కర్ణాకర్, అల్లూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్గొండ ఎంపీ..... కుందూరు రఘువీర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:27 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ ఆరో వార్డు బొడ్రాయి బజారు నందు నవగణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,మరియు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ ,మాజీ నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ ,ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాండు నాయక్ ,నిమ్మల జనార్దన్ రెడ్డి,వర్కాల సుధాకర్ రెడ్డి, పొదిల కృష్ణ, మరియు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ కొండలక్ష్మణ్ బాపూజీ విగ్రహఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్గౌడ్మరియుశ్రీరాములుఅందెల





ప్రజా పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఈరోజు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్కచేయని త్యాగాధనుడు అతను ఒక్కడేనని, మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీక బాపూజీ గారని కొనియాడారు. అనంతరం పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల్ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా దిశ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజు ముదిరాజ్, మండల్ మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, చింటూ, పద్మశాలి సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## గుర్రంగూడ ముంపు ప్రాంతాలలో పర్యటించిన నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల

నాటి బి.ఆర్.ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే ముంపు – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గ్రామంలో గల సాయి దుర్గా కాలనీ, బృందావన్ కాలనీ, పంచాయతీరాజ్ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, గడ్డం ఎన్క్లేవ్, ఆదిత్య నగర్ కాలనీలు గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి తాగునీరు, మురుగు కాలువల నిర్వహణ లేని పరిస్థితుల్లో ఇండ్లలోకి నీరు



ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి ఈరోజు ఉదయాన్నే రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆయా కాలనీలలో పర్యటించారు స్థానిక ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించాయని...గతంలోనూ ఇప్పుడు ఏ ప్రభుత్వం ఉన్న వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కి ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన శ్రీరాములు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నివారణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి, జంగా రెడ్డి, కార్యదర్శి మంజులా రాణి, కోశాధికారి జనార్దన్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పర్యటించారు.



## ప్రతి ఉద్యోగి బదిలీ సహజం...

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.. ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని ఇందిరా క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ యేసయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఇంద్ర క్రాంతి పథకం కార్యాలయంలో గత పది సంవత్సరాల విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ బైరెడ్డి రాజేశ్వరి తాటి శేఖర్ బదిలీపై ఇతర మండలాలకు వెళ్లడంతో తోటి సిబ్బంది వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా పూల మాలలతో శాలువాలతో సత్కరించారు అనంతరము వారు మాట్లాడుతూ మండలాన్ని మహిళా సంఘాలకు అందాల్సినటువంటి సంక్షేమ పథకాలు అందించడంలో తమ వంతు సహాయ సహకారాలు అందజేయడంతోపాటు తమ ఆధీనంలో పనిచేసినటువంటి వివో ఏలు కూడా తమకు సహకరించినారని వారికి సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ అంజయ్య అండాలు బి అంజయ్య కిరణ్ అకౌంటెంట్ పద్మ కంప్యూటర్ సంధ్య వివో ఏల సంఘం అధ్యక్షురాలు సల్వాది సైదమ్మ యాదయ్య విష్ణు శంకర్ అశోక్ నాగమణి విమల అరుణ ప్రశాంతి యాదమ్మ సునీత పుష్ప పిఓఎలు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం28సెప్టెంబర్2025

# -ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీకి జయంతి...



-తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27( ప్రజా గొంతుక ): కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళు లర్పించిన వారిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , సూర్య రావు , జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగెర గ్రామానికి చెందిన టిఆర్పి పార్టీ కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్,తెలంగాణ ఉద్యమ నాయకులు, స్వాతంత్ర్యసమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నివాళు లర్పించారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.."కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఒక నిస్వార్థ నాయకుడు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన మంత్రి పదవినే తృణ ప్రాయంగా వదులుకున్నారు. ఆ త్యాగ స్ఫూర్తిని ఈతరం నాయకులు, యువత తప్పక ఆదర్శంగా తీసుకోవాలి. నేడు మనం తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధి కారం గురించి మాట్లాడుతున్నామంటే, దానికి బాపూజీ వంటి మహనీయుల పోరాటాలే కారణం. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అధికారం దక్కాలనే దే ఆయన ప్రధాన ఆశయం. ఆ ఆశయా న్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఆయన చూపిన బాటలో నడుస్తూ, నిజమైన ప్రజా రాజ్యాన్ని స్థాపించడానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ కృషి చేస్తుంది."తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లడుతూ.. ?"కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణా ధ్యాయం. తెలంగాణ ఉద్యమానికి, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజల వర్గాలకు ఆయన అందించిన నాయక త్వం అపూర్వం. ఆయన కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి. ఆయన చేసిన సేవలు, చూపిన మార్గద ర్శకత్వం ఎప్పటికీ మరువలేనిది. బాపూ జీ గారి ఆశయాలకు అనుగు ణంగా, అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం దక్కే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాడుతూనే ఉంటుంది. ఆయన స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పనిచేయాలి." అదేవిధంగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు బహుజన బిడ్డలు యువత మహిళలు రాజకీయ రంగ ప్రవేశం చేయాలని కొమ్మల ప్రవీణ్ రాజు అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉప కోశాధికారి మనోజ్ కుమార్ గార, రంగన్న గారు,నాగరాజు గౌడ్ గారు,శేఖర్ గారు,రవీందర్ గారు, రమేష్ గారు, వెంకటేష్ గారు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం





అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం ప్రజా గొంతుక వరంగల్ వరంగల్, సెప్టెంబర్ 27,స్వాతంత్ర సమరయోధుడిగా, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని,లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం అని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని వరంగల్ నగరం లోని కొత్తవాడ జంక్షన్ వద్ద వున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం హన్మకొండ ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్ ఎదురుగా పద్మశాలి పరపతి సంఘం జేఏసీ హన్మకొండ జిల్లా, పట్టణ ఆద్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఈగ మల్లేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలివేసిన నిబద్దత కలిగిన రాజకీయవేత్త గా చరిత్రలో నిలిచారని, రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషి చేశారని, స్వాతంత్రోద్యమంలో మరియు నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని ఆయనను కొనియాడారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాం వ్యతిరేక మరియు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ నాయకులలో ముఖ్య ప్రముఖులు అని, నిఖార్సైన తెలంగాణ వాది అని , భావి తరాలకు బాపూజీ జీవిత చరిత్ర తెలిసే విధంగా పాఠ్యాంశాలలో పొందుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా మన భారతదేశంలో టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ కేవలం ఒకే ఒక్క గుజరాత్ రాష్ట్రం లో నే నెలకొల్పబడినది. మన దక్షిణ భారత దేశం లో ఎక్కడా కూడా ఒక్క టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ లేనందున, మన తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా లో నెలకొల్పబడిన టెక్స్టైల్ పార్క్ లో కూడా పద్మశాలి చేనేత, జౌళి కార్మికుల పిల్లల చదువులకు ప్రత్యామ్నాయంగా టెక్స్టైల్ మరియు డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ ను నెలకొల్పాలని, యారన్ మరియు ముడి సరుకుల మీద కేంద్ర రాష్ట్రాలూ జీఎస్టి ని పూర్తిగా ఎత్తి వేసి పద్మశాలి కార్మికులకు తోడ్పాటు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆడెపు రవీందర్, గుండేటి నరేందర్, కుసుమ సతీష్,గోరంట్ల రాజు, బేతి అశోక్, బైరి శ్యామ్, తుమ్మ రమేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, సాయి చాంద్, వంగరి సూర్యనారాయణ, వైద్యం రాజగోపాల్, చెంద మల్లయ్య, దేవులపల్లి సదానందం, తుమ్మ శ్రీనివాస్, గుర్రం కోటేశ్వరరావు,దాసి చందర్, వంగరి సదానందం, హన్మకొండ, వరంగల్ పట్టణ పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అధ్వానంగా మారిన రాజోలి ప్రధాన రహదారి...

-పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు...జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27( ప్రజా గొంతుక )జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండల నుండి వడ్డేపల్లి మీదుగా శాంతినగర్ వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం అత్యంత దారుణ స్థితిలో ఉంది.. మరియు వర్షాకాలం ప్రారంభమైన నాటి నుండి ఈ రహదారి పూర్తిగా దెబ్బతిని, ప్రతి అడుగూ ప్రమాదకరంగా మారింది. గుంతలు, మట్టి, నీరు, జారుడు పరిస్థితుల కారణంగా చిన్న వాహనాలకే కాదు పెద్ద వాహనాలు నడపడం కూడా అసా ధ్యమవుతోంది. రాబోయే రోజుల్లో ఆర్టీసీ బస్సులు కూడా ఈ మార్గంలో కదలలేని స్థితి తలెత్తనుందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు జారిపడి గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. చిన్న పిల్లలు, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఈ మార్గం మీద ప్రయాణించే ప్రతిసారీ ప్రాణభయంతో ముందుకు సాగుతున్నాడు. మరీ ముఖ్యంగా ఆరోగ్య అత్యవసర పరి స్థితుల్లో అంబులెన్స్ వాహనాలు సకాలంలో రాకపో వడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం మరిం త పెరుగుతోంది. ప్రజల ప్రాణాలను రక్షిం చడానికి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు వాపో యారు.రాజోలి మండల కేంద్రం ఒక ముఖ్యమైన వాణిజ్య స్థలం. ఇక్కడి రైతులు తమ పంట ఉత్పత్తులను గద్వాల్, కర్నూలు, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ఈ రహదారినే ఉపయోగిస్తారు. కానీ రహదారి దెబ్బతినడం వల్ల పంట సరఫరాలు ఆలస్యం అవుతు న్నాయి. అలాగే వ్యాపారులు, రోజువారీ కూలీలు, ఉ ద్యోగులు తమ జీవనాధారానికి ఇబ్బందులు పడుతు న్నారు. ఈ పరిస్థితి కొనసాగితే స్థానిక ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యలో ఎటువంటి రాజకీయ కోణం లేదని, కేవలం ప్రజల ప్రాణ రక్షణకే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నాడు. అధికార పార్టీకి చెందిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్. ప్రతిపాక్ష పార్టీ ఎమ్మెల్యే విజయయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అందరూ కలిసి నిలబడి జిల్లా అధికారులను ఒత్తిడి చేయాలని ఆ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నాడు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకూడదు. ఒకవేళ రోడ్డు పరిస్థితి కారణంగా ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుంది. కాబట్టి ఆలస్యం చేయకుండా అత్యవసర నిధులను వినియోగించి తక్షణమే రహదారి మరమ్మతులు ప్రారంభించాలి. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# బాలసదనంపిల్లలబతుకమ్మవేడుకలు



ప్రజా గొంతక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఆహ్లాదకరంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, బాలరక్ష భవన్ సిబ్బంది,బాలసదనం పిల్లలు మరియు సిబ్బంది పాల్గొని బతుకమ్మను నృత్యాలతో,పాటలతో ఆనందంగా జరుపుకున్నారు.సాంప్రదాయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొని, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.

# గజ్జెల చెన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి.



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత హైదరాబాదులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి శనివారం హైదరాబాదులోని గజ్జెల చెన్నారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ గుర్రంపోడు మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లోజు నాగార్జునా చారి ఉన్నారు.



# తెలంగాణ పోరాట యోధుడి విగ్రహ ఆవిష్కరణలో.. కేఎల్ఆర్ డిబిఆర్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల గొంతుకై నిలిచిన నిస్వార్థ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకుడు %6% టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ:-నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో,స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ,తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా వదిలిన నిజమైన తెలంగాణ వాది,1969,2009%-%12 తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న బాపూజీ,రాష్ట్ర చేనేత సహకార రంగానికి విశేష సేవలు అందించిన నాయకుడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు




# మార్కెట్ యార్డ్ లో హమాలీలకు ఏకరూప దుస్తుల పంపిణీ

చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) శనివారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ కార్యాలయం నందు చౌటుప్పల్ మార్కెట్ యార్డు నందు పని చేయు హమాలీలు, దడవాయి మరియు చాటవలకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఏకరూప దుస్తుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు మహమ్మద్ గౌస్ ఖాన్ బీమల వెంకట రెడి సుర్వి వెంకటేష్ గౌడ్ ప్రజాప్రతినిధులు మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరి పై ఉండాలి ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 27 (ప్రజాగొంతుక) : దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనగూడ రామకృష్ణ నగర్ కాలనీలో శనివారం అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దాత్రి నాథ్ గౌడ్, జర్నలిస్ట్ సురేష్, ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎమ్మెస్ శ్రీనివాస్ రెడ్డి, కాంతి రాజు, హరికృష్ణ కృష్ణారావు బాదం సురేష్ రెడ్డి బ్రహ్మారెడ్డి చంద్రసేనారెడ్డి కేశవరెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాజరాజేశ్వరిదేవిగాదర్శన మిచ్చిన గాయత్రి అమ్మవారు.

ఆర్యవైశ్యసంఘంసభ్యులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలోఆర్యవైశ్యసంఘంఅధ్యక్షులు,రావూరిసురేష్,కుమార్,శెట్టిఆధ్వర్యంలోఆర్యవైశ్యమ హిళసోదరీమణులు విశ్వా వసు నామ సంవత్సరదేవీశరన్నవ రాత్రిఉత్సవాలలోభాగంగా(ఆరవ)రోజుగాయత్రిఅమ్మవారినిశ్రీరాజరాజేశ్వరిదేవిగాఘనంగాఅ లంకరించడంజరిగింది.ప్రాతఃకాలంనుండే,పూజారి వినయ్ కౌశల్ శర్మ చేతులమీదుగా, అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు,హెూమాలు జరిపించారు.అలాగేసాయంత్రంసమయంలోఆర్యవైశ్యసోదరీమణులందరూకూడా,బతుకమ్మఉ త్సవాలుఅంగరంగవైభవంగా,నిర్వహించడం జరిగింది. పూజానంతరంపూజారికౌశల్,శర్మచేతులమీదుగా మహా మంగళహారతి ఇచ్చిభక్తులకుతీర్థ,ప్రసాదవితరణలుచేసిఅనంతరంఅన్నదానకార్యక్రమంఘనంగానిర్వహించార ు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులుతదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.



## 29న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు జిల్లా వైద్య శాఖ అధికారి రవి కుమార్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- నాగర్ కర్నూల్ లో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను బస్తీ దవాఖానాల్లో మెడికల్ అధికారికి ఒప్పంద పద్ధతిన వైద్యాధికారి నియామకానికి ఈ నెల 29న సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్లో వాక్-ఇన్ ఇం టర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డా. రవి కుమార్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు. అభ్యర్థులు కలెక్టరేట్లోని జిల్లా వైద్య, ఆరో గ్యశాఖ కార్యాలయంలో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు దరఖాస్తుతో పాటు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు.



### ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా

## ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 27 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లోని ప్రభుపాద లే ఔట్ కాలనీలోని వరద నీటి కాలువలు అడ్డంగా అపర్ణ కన్స్ట్రక్షన్ గోడ కట్టడంతో వరద నీరు ప్రవాహం సరిగా వెళ్లక కాలనీలు ముంపు కు గురవుతున్నాయి. ఈ క్రమంలో శనివారం సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే గాంధీ పరిశీలించి నాల ప్రవాహానికి అడ్డుగా ఉన్న గోడ తొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరుతుందని, వర్షం పడిన ప్రతిసారి కాలనీ ముంపుకు గురవుతుందని అన్నారు. అపర్ణ కన్స్ట్రక్షన్ వారు చేసిన నిర్వహకంతో వరద నీరు బయటకు వెళ్లకుండా అడ్డుగా గోడ కట్టడంతో వరద నీరు వెనక్కి వచ్చి కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, అపర్ణ వాళ్ళు ఎక్కడ ఉంటే అక్కడ చుట్టపక్కల కాలనీ వాళ్లకు ఇబ్బందులు తప్పట్లేదు అన్నారు. వారి అవసరాలకనుగుణంగా నాలాను మలుపు తిప్పడంతో గోడ అడ్డంగా కట్టడం వలన తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అపర్ణ వాళ్ళు మసీదు బండ, గోపన్ పల్లి, గంగారంలో కూడా నాళాల ను మళ్లించి వారి స్వలాభం కోసం నిర్మాణాలు చేపట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నాల పై ఆక్రమణలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, నిర్దాక్షిణ్యంగా ఆక్రమణలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## పోరాటాలకు త్యాగాలకు మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్27) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను టిఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం పోరాటాలకు త్యాగాలకు మారుపేరుగా నిలిచిందన్నారు ఆయన చిన్నతనం నుండే నిజాం నిరంకుశ పాలన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడాలని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మంత్రి పదవిని కూడా వదులుకున్నారని గుర్తు చేశారు స్వాతంత్ర సమరయోధులు మరియు అణగారిన కులాల వర్గాల కోసం ఎంతో సేవ చేశారని పద్మశాలి కులస్తుల బాంధవుడు అని ఆయన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ సదాశివుడు ,బాసని చంద్రమౌళి, బడుగు రవీందర్ ,బూర ఈశ్వరయ్య, చందనాల జనార్ధన్, బడుగు సునీల్, బడుగు అశోక్ దుంపేటి రమేష్, బాసని రాజు, చందనాల జనార్ధన్ వలస పృద్వి ,దాసరి కుమారస్వామి, గుండ రమేష్ ,మామిడి వెంకటేశ్వర్లు ,సామల శ్రీనివాస్ ,సామల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు, పసునూటి రాజయ్య, సామల మహేందర్ పశునుంటీ రాజు, కొలిపాక రాజేందర్ ,దాసరి రమేష్, సామల సత్యం ,వంగరి శ్రీనివాస్, గుండు రవి దేవులపల్లి శ్రీనివాస్, సామల ప్రశాంత్, దిండిగాల నాగార్జున్ , దిండిగాల నాగరాజు,దాసరి శ్రీనివాస్, పసునూటి వేణు, వల్లాల మహేష్ ,ఆడిదల రాజిరెడ్డి, చాడ రాజిరెడ్డి, అడిదల శ్రీనివాస్ రెడ్డి, అడిదల జైపాల్ రెడ్డి, అడిదెల రాజిరెడ్డి, కళ్ళేపు మురళి, చాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి..

ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 27// సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొన్యాల గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపంలో దుర్గాదేవికి ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో మాజీ లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, ఆశయ్య,శ్రీకాంత్,వీరేందర్, అజ్జు,ఇబ్రాహీం,తదితరులు ఉన్నారు

### శివాజీ నగర్ కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారికి

## మిరియాల ప్రీతం ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 27 (ప్రజాగొంతుక) : శివాజీ నగర్‌లోని కట్ట మైసమ్మ దేవాలయంలో, దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అన్నప్రసాదం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి మిరియాల ప్రీతమ్ హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ "అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండి వారికి ఐశ్వర్యం, ఆయురారోగ్యం, శాంతి, సంతృప్తి ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, మహేష్ సహా వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 27 (ప్రజాగొంతుక) : దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి పూజ కార్యక్రమంలో



శనివారం పిఏసీ ఛైర్మెన్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి డివిజన్ పరిధి మసీదుబండలో ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఐశ్వర్యం, ఆయురారోగ్యం, శాంతి, సంతృప్తి లభించాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

### దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్

## రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 27 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్, ఓల్డ్ లింగంపల్లిలో హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ భక్తులు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని, గోపినగర్ లో శ్రీ దుర్గా మాత అమ్మవారిని



కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ఎస్ ఎల్ విడిసి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, గోవర్ధన్ గౌడ్, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, పురం విష్ణువర్ధన్ రెడ్డి, అఖిల్, వినయ్, రేవంత్ రాజ్ ముదిరాజ్, భరత్ గౌడ్, కిరణ్ యాదవ్, రేవంత్, సాయి గౌడ్ హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ భక్తులు, నర్సింలు, కళ్యాణ్, అంబు, నాని, రాజు, అర్జున్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దేవి శరన్నవరాత్రులలో అమ్మవారికి బోనాల సమర్పణ

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున పండితులు కౌశిక్ శర్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.. మహిళలంతా బెల్లపు అన్నం వండుకొని, బోనం ను నెత్తిపై పెట్టుకుని పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య భక్తి పాటలతో మా కుటుంబాలు చల్లగా చూడాలని అమ్మవారికి మొక్కుకొని నైవేద్యం సమర్పించారు.. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవాసమితి నిర్వాహకులు రొట్టె శ్రీధర్, లతిక దంపతులు, నాయకులు, భవాని దీక్ష పరులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం28సెప్టెంబర్2025



## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు.. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలోను పాల్గొన్నారు నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ సాధనకోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషిచేశారన్నారు..కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, అంగోత్ రాజు నాయక్, వర్కల యాదగిరి గౌడ్, కర్నాటి మనోహర్, పోచారం సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్, మునగపాటి నవీన్, స్వర్ణగంటి ఆనందం, నిమ్మగూడెం సుధీర్ గౌడ్,మంత్రి రాజేష్, లచ్యా నాయక్, ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, కాకి కుమార్, దుద్దు కృష్ణ యాదవ్, చెంద్రమౌళి, రవీనా, జొరల రమేష్, సంజయ్,కటికల మహేందర్,ఒగ్గు లింగం, వీరిబాబు,సిద్దు, శ్రీశైలం, రాజు, మహేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ గాయత్రి కాలేజీలో బతుకమ్మ సంబరాలు

చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) శ్రీ గాయత్రి కాలేజీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయమని మన జీవన విధానం అని ,రకరకాల పూలతో అలంకరించిన బతుకమ్మను గౌరమ్మను చేసి పూజించడం మన ఆచారమని తెలిపారు చైర్మన్ బండారి మయూ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు మన సంప్రదాయాన్ని ఐకమత్యాన్ని ప్రకృతిని కాపాడే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో విచ్చేసి ఆటపాటలతో సందడి చేశారు బతుకమ్మ నృత్యాలు చేస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బండారి మయుడు రెడ్డి కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి ప్రిన్సిపల్ దయాకర్ మరియు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## చేనేత అభివృద్ధి కోసం శ్రమించిన

### బాపూజీ జయంతి ఉత్సవాలు ఓదెలలో

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. తెలంగాణా పోరాటంలో అహర్నిశలు పోరాడిన బాపూజీ, ఎన్నో త్యాగాలు చేసి చరిత్రలో నిలిచిపోయారు. ముఖ్యంగా ఆయన పదవీ త్యాగం, సమాజం కోసం చేసిన కృషి, పద్మశాలి చేనేత అభివృద్ధి కోసం చేపట్టిన పథకాలు, తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన కీలకపాత్రను వక్తలు స్మరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొండ లక్ష్మణ్ బాపూజీ నిజమైన ప్రజానాయకుడని, సమాజం కోసం స్వార్థం లేకుండా శ్రమించిన మహనీయుడని కీర్తించారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ చేనేత వృత్తిని మరింత బలోపేతం చేయాలని, యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, ఖ్యాతం వెంకటేశ్వర్లు, మేరుగు భీష్మచారి, ఖ్యాతం రాజేంద్రప్రసాద్, తాటికొండ రామచంద్రం, ఖ్యాతం శ్రీనివాస్, సదానందం, ఆడెపు రవి, కడవేర్ల రమేష్, గుండేటి కుమార్, తాటికొండ సత్తయ్య, సింగని రాజేందర్, ఖ్యాతం సత్యనారాయణ, అల్లకట్ల వెంకటేశ్వర్లు, ఖ్యాతం మల్లేశం, సింగని నరసింహులు, వంగరి రమేష్ తదితరులు పాల్గొని బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. పద్మశాలి కులబంధువులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాపూజీ 110వ జయంతి వేడుకలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు.



## డా.బి.ఆర్ అంబేద్కర్ కలలను నేడు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయడం అభినందనీయం. "దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్రభాను"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:27:: కొండపాక న్యూస్:: భారతదేశంలో జనాభా దామాషా ప్రకారం భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలు పంచుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న కలలను నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం అభినందనీయమని కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో విలేకరుల సమావేశంలో దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్రబాను అన్నారు.శతాబ్దల వెనుకబాటుతనానికి చదువు మరియు అవకాశాలు కల్పించకపోవడం ప్రధాన కారణమని, అదే విధంగా రాజ్యాంగం ప్రకారం రావలసిన హక్కులను పొందాలంటే ప్రభుత్వాలు వారికి వారి జనాభా ప్రకారము వారి వాటాను వారికి కేటాయించాల్సినటువంటి అవసరం ఉందని తెలియజేశారు. భారతదేశంలో అతిపెద్ద సామాజిక వర్గమైనటువంటి బీసీ వర్గానికి తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించి జీవో తీసి వారికి సరైన న్యాయం చేయడం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడాలని మరియు ఎస్సీ ఎస్టీలకు కూడా జనాభా దామాషా ప్రకారము రిజర్వేషన్లు పెంపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, రాజారత్నం,మల్లేశం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల జీవో చారిత్రక మైలురాయి - యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగెశ్రీకాంత్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు/స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేయడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం బీసీల పక్షపాతం స్పష్టంగా చూపుతుందన్నారు.



దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి, అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి, తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతోగానో ఉందని, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, గ్రామాలు అభివృద్ధి చెందుతేనే,ఈ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నది ఎంత నిజమో. యువతే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది రాయి లాంటి వాళ్ళు అనేది అంతే నిజం. కాబట్టి, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతరానికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి బీసీ బిడ్డ, యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.




## డైనమిక్ లీడర్ నరసింహచారికి దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమానికి ఆహ్వానించిన అభిమానులు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ దంతోజి నరసింహచారి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని.. రాచులూరు గ్రామంలో.. దుర్గ మాత అమ్మవారి కమిటీ ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ దంతోచి నరసింహ చారిని ఆహ్వానించడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు ఊదరి మహేష్ తో పాటు.. కమిటీ సభ్యులు సోమవారం నిర్వహించే అమ్మవారి పూజకు ఆహ్వానించడం జరిగింది

## అక్రమ వసూళ్లపై విచారణ జరపాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనుల కోసం కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న సమాచారం నేపథ్యంలో వారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జాయింట్ సెక్రెటరీ సోందే మల్లు దొర డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన సూచనలు, ముగ్గులు వేసే, గోతులు తవ్వించే పనులు మాత్రమే పంచాయతీ సెక్రటరీ ద్వారా చేయబడాలి. అయితే, సెక్రటరీ ప్రమేయం లేకుండా 2500 డబ్బులు వసూలు అయ్యాయని లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు.ఆరోపణలు వచ్చిన ఫిర్యాదుపై పంచాయితీ సెక్రటరీని అగుడుగా సెక్రటరీ నా బాధ్యత లేదు, నా పని కేవలం ఫోటో తీసి అప్లోడ్ చేయడమేఅని సమాధానం ఇచ్చినట్టు తెలిపారు. రాజకీయ బ్రోకర్ల సహకారంతో డబ్బులు వసూలు అయ్యాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

## స్వాతంత్రోద్యమంనిజాం రాచరికానికి వ్యతిరేకంగా సాయిధ పోరాటం చేసిన గొప్ప యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ.. కొండ శ్రీనివాస్..



ప్రజా గొంతుక ప్రతినిధి/మేడిపల్లి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి గౌరవ అధ్యక్షులు విద్యావేత్త సీనియర్ జేఏసీ నేతపాత్రికేయుడు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ..ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భం కొండ శ్రీనివాస్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొట్టమొదటిసారి మంత్రి పదవిని త్యాగం చేసిన మహానేత డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని భారత స్వాతంత్రోద్యమం, నిజాం రాచరికనికి వ్యతిరేకంగా జరిగిన సాయిధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమాలో క్రియాశీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన ఉద్యమ స్ఫూర్తి కొనసాగిస్తూ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## విజయదశమి శుభాకాంక్షలు సందిమల్లారెడ్డి



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు బుధవారం రోజున ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## చిన్నప్పటి నుంచే సేవభావం అలవాటు చేసుకోండి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక ) : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ లోని శాంతినగర్ పతనం లో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థిని, విద్యార్థుల కు శాంతినగర్ సేవా సమితి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ తన తండ్రి షేక్



ఖాదర్ షరీఫ్ 30 వ వర్ధంతి సందర్భంగా శనివారం తమ చదువు కు అవసరం అయ్యే సామాగ్రి ఒక కిట్ లా తయారు చేసి వారికి అందించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతు"2004 వ సంవత్సరము నుంచి ప్రతి వర్ధంతి కి సేవా కార్యక్రమం చేస్తున్నాని, ఈ సేవా చేయడం లో తనకు ఆనందం మరియు సంతోషం గా ఉంది అని, విద్యర్థిని, విద్యార్థులు చిన్నప్పట్టి నుంచి సేవా భావం అలవాటు చేసుకో వాలని, విద్యార్థిని, విద్యార్థులు కరాటే లో ప్రతిభ చూపడం తో పాటు చదువు లో కూడా మంచి ప్రతిభ కనబరచి పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకోని రావాలని,ఈ వర్షాలు తగ్గిన తరువాత మరింత మందికి ఈ సామాగ్రి ని అందిస్తామని, శారీరక దృఢత్వం కొరకు కరాటే నేర్పుతున్న బ్లాక్ బెల్ట్ మాస్టర్ సద్దాం కు ఒక బహుమతి మరియు శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యుడు దాసువరం నాగరాజు, పవన్, వెంకటేష్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వరద ...బీభత్సం నిజాంసాగర్ కు గంగమ్మ పరుగులు



ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 27)సింగూరు ప్రాజెక్ట్ నుండి ఒక లక్ష పై చిలుకు క్యూసెక్కుల నీరు వదలడంతో ఆ వరద నీరు బీభత్సం సృష్టించింది. గంగమ్మ ఉగ్రరూపం దాల్చి నిజాంసాగర్ ప్రాజెక్టు వైపు పరుగులు తీసింది. ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ ద్వజ స్తంభం వద్ద అమర్చిన రేకులు, లడ్డు,పులిహొూర ప్రసాద విక్రయ కేంద్రం రేకులు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఎల్లాపూర్ వంతెన పై నుండి నీరు భారీ స్థాయిలో ప్రవహించడంతో మెదక్ – బొడ్మట్ పల్లి ప్రధాన రహదారిలో రాకపోకలు బంద్ అయ్యాయి. ఏడుపాయలలో వంతెన వద్ద సైతం రాకపోకలు నిలిచిపోయాయి. తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆ ప్రాంతాలను పరిశీలించారు. మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు .

# కొండ లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి



తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్ చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణే ఊపిరిగా,ప్రత్యేక రాష్ట్ర సాధనే తన ధ్యేయంగా బ్రతికి తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన వీర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆయన జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గట్టు మొగలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వరంగల్ డిక్లరేషన్ సమావేశంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కి భారతరత్న ఇవ్వాలని మా పార్టీ లక్ష్యంగా ప్రకటించిన విషయాన్ని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్, జేట్ట కృష్ణ కురుమ, శివ కుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు .

# ధాన్యలక్ష్మిగా లక్ష్మీ అమ్మవారు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహొూత్సవాలలో అయిదవ రోజు అయిన శనివారం శ్రీ లక్ష్మీ అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమార్చన లో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. చక్కెర పొంగలి ప్రసాదాన్ని నివేదించి భక్తులకు వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ ఆలయ అర్చకులు శ్రీ కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు పాల్గొన్నారు. ఆదివారం శ్రీ విజయలక్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## కొండాయిపల్లి,డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్

# విగ్రహావిష్కరణ కార్యక్రమం

ప్రజా గొంతుక,చౌడాపూర్:మండల అంబేద్కర్ యువజన సంఘం



అధ్యక్షులు పరిగి అశోక్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ 28/09/2025 నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జయప్రదం చేద్దాం!మండల ప్రజలు కొండయి పల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది.కాబట్టి చౌడాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని అంబేద్కర్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు,అంబేద్కర్ సంఘ సభ్యులు, వివిధ యువజన సంఘాల నాయకులు,పార్టీలకతీతంగా హాజరు కాగలరు.అందరూ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాట్లాడడం జరిగింది.



# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో.. కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలు

పెద్దపులి నాగారం గ్రామంలో.. కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ఉద్యమకారుడు సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి విద్య వేత రాజకీయ చానికుడు మాజీ మంత్రి శ్రీ ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా మహనీయునికి సంఘం తరపున నివాళులర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య వ్యక్తులు పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న సంజీవ నేత, ఉపాధ్యక్షులు పల్నాటి అశోక్ నేత, చెన్న సంతోష్ కుమార్ నేత, ప్రధాన కార్యదర్శి దాస శ్రీనివాస్ నేత, సంయుక్త కార్యదర్శి చెన్నా శ్రీను నేత, కోశాధికారి దాస శ్రీశైలం నేత, కార్యనిర్వాహక సభ్యులు చెన్న హరినాథ్ నేత, పల్నాటి నరేష్ నేత, దాస శ్రీహరి నేత, సిరిపురం మహేష్ నేత, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది

# ఓదెల రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం వినతి పత్రం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రస్తుతం భక్తులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు పల్లె ప్రజలకు తగిన సౌకర్యాలు అందించడం లో వెనుకబడింది. ప్రత్యేకంగా, ప్లాట్ఫాం షెడ్లు లేవు, మంచినీటి వసతులు, టాయిలెట్లు లేవు, బూబ్ లైన్స్, రిజర్వేషన్, సిగ్నల్ ఆపరేటింగ్, అనౌన్స్‌మెంట్, స్టేజీవర్ వంటి సౌకర్యాలు అందుబాటులో లేవు. కరీంనగర్%-%తిరుపతి మధ్య (16031, 16032 జి.టి ఎక్స్‌ప్రెస్) రైళ్లను ఉపయోగించే భక్తులు, పల్లె ప్రజలు దీని వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్య సమక్షంలో, ఈ స్టేషన్‌ను ప్రభుత్వ స్థాయిలో అభివృద్ధి చేసి, మొత్తం సౌకర్యాలు కల్పించడానికి, ప్రైవేటీకరణను రద్దు చేసి, కొత్త నిర్మాణాలు (మొత్తం 35 కోట్ల రూపాయల విలువ) నిర్మించడం, పల్లె ప్రజల సౌకర్యార్థం ప్లాట్ఫామ్ షెడ్లు, మంచినీటి వసతులు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, సిగ్నల్ వ్యవస్థలు, అనౌన్స్‌మెంట్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఓదెల రైల్వే స్టేషన్ 2024%-%25 సంవత్సరానికి 59,23,099 రూపాయల ఆదాయం పొందినప్పటికీ, భక్తులు, పర్యాటకులు, స్థానిక ప్రజల సౌకర్యం కోసం వెంటనే అభివృద్ధి అవసరం.ఈ అభ్యర్థనకు మీ దయ, సహకారం అందాలని కోరుకుంటూ, ఓదెల గ్రామానికి చెందిన తాటికొండ వెంకటేశ్వరు, తాటికొండ కృష్ణమాచారి వినతి పత్రం శనివారం అందజేశారు.

# జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియలి కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది సెప్టెంబర్ 27సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య , లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.జిల్లాలోని 21 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ కటగిరీలలో మహిళా రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 21 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 జెడ్.పీ.టీ.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా జిల్లాలోని 21 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.





# ( కృష్ణా నదిపై ) ప్రియదర్శినిజూరాల ప్రాజెక్టు పై... కవిత...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 ( ప్రజా గొంతుక):ఉత్తుంగతరంగమై...మహారాష్ట్ర( మహాబలేశ్వర్)లో తల్లి ఏరుగా ఉద్భవించి..మా..గద్వాల జూరాల ప్రియదర్శినిగా మారి మాఆకలి దప్పులు తీర్చే మా తల్లి కృష్ణమ్మ..నీటి అందాలను, జలపాతాలను ప్రవాహం యొక్క ప్రతిరూపమై..పర్యాటక కేంద్రంగా మారి..మనిషికి జలం యొక్క ఆవస్యకతను తెలుపుతూ..అమ్మకడుపులో ఉమ్మనీరుతో పుట్టి..తులసి నీళ్ళలో ప్రాణం పోయేదాకా..మనిషికి నీరే ఆదారం..నీరే సమస్త జీవులకు ప్రాణం.. నీరు మనకు ఎంతో పదిలిం..నిర్లక్ష్యం చేస్తే జీవజాలం శిథిలం..జలాన్ని నిత్యం చేస్తే..వృధా తప్పదు అనునిత్యం వ్యధాపొదుపు చేయక పోతే నీరు చివరకు మిగిలేది కన్నీరు..నీరు లేనిదే మీరు లేరు.. జలం లేనిదే జగం లేదు..అన్నమై ఆకలి తీర్చిన.. ఓ తల్లీ... భూ గర్భ జలాల ను పెంచి పంట పొలాలకు కొంగు బంగారమైనమా జీవజాలం..”మా తల్లి కృష్ణమ్మ “కవిత సేకరణ:–బంగ్రోతు రామాంజనేయులు, %హీూ, మీాఔ, హీూ, దీ.వఽ%, సద్దలోనిపల్లిగ్రామం గద్వాల( జిల్లా).

# కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో అధికారంగా వేడుకలు



ప్రజాగొంతుక. కామారెడ్డి న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ శనివారం జిల్లా అధికార యంత్రాంగం ఐడిఓసిలో అధికారికంగా బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళల ఉద్యోగినిలతో బతుకమ్మ ఆడి ఉత్సవాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని ఈ పండుగను కలెక్టరేట్ లో అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులతో వైభవంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎంతో పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు ఎంతో సంతోషంగా ఈ పండుగలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా మహిళా ఉద్యోగులు, తెలంగాణ గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య జీవితం నుండే సేవాభావం అలవాటు చేసుకోండి.

శాంతినగర్ సేవాసమితి సభ్యుడుషేక్,అస్లాంషరీఫ్.ప్రజా గొంతుక ప్రతినిధి నిద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. వడ్డేపల్లిమున్సిపాలిటీలోనిశాంతినగర్,లోకరాటేనేర్చుకుంటున్నవిద్యార్థిని,విద్యార్థులకుశాంతినగర్,సేవాసమితిసభ్యుడుషేక్,అస్లాంషరీఫ్,తనతండ్రిషేక్,ఖాదర్,షరీఫ్30వవర్ధంతిసందర్భంగా శనివారంతమచదువుకు అవసరం అయ్యే సామాగ్రినీఒకకిట్,లాతయారుచేసివారికిఅందించారు. ఈ సందర్భంగా షేక్ అస్లాంషరీఫ్,మీడియాతో మాట్లాడుతు 2004 వ సంవత్సరం నుంచి ప్రతివర్ధంతికిసేవాకార్యక్రమంచేస్తున్నాని,ఈసేవా చేయడంలో తనకు ఆనందంమరియుసంతోషంగాఉందని,విద్యార్థినివిద్యార్థులు చిన్నప్పట్టి నుండేసేవాభావంఅలవాటుచేసుకోవాలని,విద్యార్థిని,విద్యార్థులుకరాటేలో ప్రతిభచూపడంతో పాటు చదువులో కూడా మంచి ప్రతిభ కనబరచి పుట్టినఊరికిమంచిపేరు తీసుకోనిరావాలనిఆయనఆకాంక్షించారు.ఈవర్షాలుతగ్గినతరువాత మరింత మందికి ఈ సామాగ్రినిఅందిస్తామని, శారీరక ధృఢత్వంకొరకు కరాటే నేర్పుతున్న బ్లాక్ బెల్ట్ మాస్టర్ సద్దాం కు ఒక బహుమతిమరియు శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితిసభ్యుడుదాసువరంనాగరాజు,పవన్,వెంకటేష్,తదితరులుపాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం28సెప్టెంబర్2025

# సుల్తానాబాద్ అతి సుందరంగా తీర్చిదిద్దుతాం.





రెండు కోట్ల 50 లక్షలతో నిర్మాణం చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభం ఎమ్మెల్యే విజయరమణారావు.ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ పట్టణానికి నూతన శోభను తీసుకువచ్చేందుకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రంగారావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పూసల రోడ్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన రోడ్డు, డివైడర్, సెంటర్ లైటింగ్ ను, స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ నుండి పూసల రోడ్డు వరకు నూతనంగా రెండు కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టామని త్వరలోనే అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టిపల్లి రోడ్డు వరకు మున్సిపల్ నుండి చెరువుగట్టు వరకు, చెరువు కట్ట నుండి గట్టపల్లి రోడ్డు వరకు పూర్తిస్థాయిలో కోట్లాది రూపాయలతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆధునికరించి ఫౌంటెంట్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. చెరువు కట్టను సైతం 9 కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. హైలాండ్ లను ఏర్పాటు చేసి సుల్తానాబాద్ అతి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. సుల్తానాబాద్ ను గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిందని గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు సుల్తానాబాద్పై సవతి తల్లి ప్రేమను చూపారని రాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి పనిని చేపట్టి తీరుతానన్నారు. సుల్తానాబాద్ లో ఉన్న కార్యాలయాలను తరలించకపోయారని ప్రస్తుతం ప్రతి కార్యాలయాన్ని సుల్తానాబాద్ కు తీసుకువచ్చే విధంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 15 కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి పరచామని మరో 15 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడం జరిగిందని త్వరలోనే సుల్తానాబాద్ మున్సిపాలిటీ మరో 15 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయి రి మహేందర్, కాంగ్రెస్ నాయకులు డి దామోదర్ రావు.అబ్బయ్య గౌడ్, పన్నాల రాముడు, చిలుక సతీష్, అమీర్ శెట్టి రాజలింగం, అమీర్ శెట్టి తిరుపతి, మహ్మద్ రఫీ,చింతల రాజు,, కుమార్ కిషోర్, దున్నపోతుల రాజయ్య,, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్,, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, తొ గ్రి కొండ ప్రభాకర్, కోట శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ గజ బీమ్ కార్ జగన్, తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.



# మద్యం షాపుల నిర్వహణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ప్రజలకు తెలియ జేయునది ఏమనగా జగిత్యాల జిల్లా లో మొత్తం 71 మద్యం షాపులకు దరఖాస్తులు 2025-27 లైసెన్స్ పీరియడ్ ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది, కాగా ఇట్టి 71 షాపులకు గాను తేది 26.09.2025 నుండి 18.10.2025 వరకు (కార్యాలయ పని సమయములలో) దరఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తు చేయదలచువారు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆదార్ కార్డ్, పాన్ కార్డ్ , సామాజిక వర్గం నకు కేటాయించబడిన షాపులకు దరఖాస్తు చేసుకొను అబ్యర్డులు వారి యొక్క కుల ధృవీకరణ పత్రం,దరఖాస్తు రుసుమునకు గాను రూపాయలు 3,00,000 ల డీ.డీ కౌంటర్, (ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ స్టేషన్, జగిత్యాల ధరూర్ క్యాంప్ నందు గారి పేరు పైన తీయవలెను) రూపాయలు 3,00,000 ల చలాన్ ( నాన్ రిఫండబుల్) దరఖాస్తు తో పాటుగా మా యొక్క దరఖాస్తుల స్వీకరణ కౌంటర్, ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ స్టేషన్, జగిత్యాల ధరూర్ క్యాంప్ నందు సమర్పించగలరు. ఇట్టి మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించుటకు చివరి తేది 18.10.2025, 05.00 గంటల వరకు మాత్రమే కావున ఇట్టి అవకాశాన్ని వినియోగించగలరు. డ్రా తేది 23.10.2023 రోజున విరూపాక్షి గార్డెన్స్, కరీంనగర్ రోడ్, జగిత్యాల నందు ఉదయం 11.00 గంటలకు మొదలగును.మరిన్ని వివరాల కొరకు ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ ఇనస్పెక్టర్ , జగిత్యాల 8712658824ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ ఇనస్పెక్టర్ , ధర్మపురి 8712658825ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ ఇనస్పెక్టర్ , మెట్ పల్లి 8712658826ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ ఇనస్పెక్టర్, జిల్లా టాస్క్ ఫోర్స్,జగిత్యాల 8712658823 లను సంప్రదించగలరు అని జిల్లా ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ అధికారి ఎ.సత్యనారాయణ గారు తెలిపారు

# అలరించిన హంసిక నృత్యం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలోని కళాశాల నృత్య కళానికేతన్ వారు దిడుగుపాడు నందు దేవిశరన్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బాలా త్రిపుర సుందరి అలంకరణ సందర్భంగా ప్రత్యేక కుమారి పూజ నిర్వహించారు.అనంతరం డాన్స్ అకాడమీ చిన్నారుల చేత ప్రసాదం అందజేశారు. బాలా త్రిపుర సుందరి అలంకరణ ప్రత్యేకతను గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాసాధన నృత్య కళానికేతన్ ఆర్గనైజర్ డ్యాన్స్ మాస్టర్ కళ్యాణపు నాగరాజు శాస్త్రీయ నృత్య గురువులు మహేశ్వరి ఇంచార్జీ సింధు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు

# కొండా లక్ష్మణ్ బాపూజీ : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా.



ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967, 1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య గారి క్యాబినేట్లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్మంతర్లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, శేఖర్, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఉప్పల్ అభివృద్ధి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తో సాధ్యం.. జె విజయ భాస్కర్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుకు ప్రతినిధి ఉప నియోజకవర్గంలోని బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయభాస్కర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించడం జరిగినది. అనంతరంమాట్లాడుతూఉప్పల్ నియోజకవర్గం లో ఇంత అభివృద్ధి జరుగుతుందంటే కేవలం మన స్థానిక శాసనసభ్యులు శ్రీ బండారు లక్ష్మారెడ్డి తో మాత్రమే సాధ్యమవుతుంది. మల్లాపూర్ డివిజన్ లో గౌరవ కార్పొరేటర్ పాన్నాల .దేవేందర్రెడ్డి గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్ కు కోట్ల నిధులు వెచ్చిస్తూ మల్లాపూర్ డివిజన్ ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో ముందున్నారు. ఇంకాఉప్పల్ నియోజకవర్గం లో అభివృద్ధి జరగాలంటే సుమారు 30కోట్ల రూపాయల నిధులు అవసరం ఉంది. కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఉప్పల్ నియోజకవర్గనికి నిధులు కేటాయించక పొగ లేని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. మల్లపూర్ డివిజన్లో ఎన్నోనిధులు వెచ్చించి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న శ్రీ బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ,జెరిపోతుల ప్రభుదాస్ పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల

## నేతల సమక్షంలో. లాటరీ పద్ధతి ద్వారా రిజర్వేషన్ ప్రక్రియ వెల్లడి



కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని జెడ్పిటిసి మరియు ఎంపీపీ స్థానాలకు లాటరీ ద్వారా వివిధ రిజర్వేషన్ల ప్రక్రియ నిర్వహించారు.

# ఓదెల మండలంలో 9కోట్ల 55 లక్షల 20 వేల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు









ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామం నుండి రూపు నారాయణపేట గ్రామం వరకు బీటి రోడ్డు మరియు మానేరు వాగు నుండి వాటర్ ట్యాంక్ వరకు పైపు లైన్ మరియు మహిళా సమైక్య భావనం మరియు సీసీ రోడ్లు,డ్రైనేజీ లు పలు అభివృద్ధి పనులకు రూ.8కోట్ల 86 లక్షల నిధులతో మరియు జీలకుంట,గుండ్లపల్లి గ్రామాల్లో శనివారం రూ.69 లక్షల 20 వేల రూపాయల నిధులతో గ్రామపంచాయతీ,మహిళా సమాఖ్య భవనం,కంపౌండ్ వాల్స్,సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,ఓదెల మల్లికార్జున దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య,గోపు నారాయణ, గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ దొండపాటి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, ధర్మకర్త సమిరెడ్డి, మారెళ్ళ శ్రీనివాస్, రెడ్డి రజినీకాంత్, ఆకుల మహేందర్,మరియు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,పలు గ్రామాల ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు..ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని లక్ష్మిప్రసన్న ఫంక్షన్ హాల్లో శనివారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఓదెల మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన 36 మంది లబ్ధిదారులకు రూ.36,04,176 /- లక్షల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్ మరియు స్థానిక నాయకులతో కలిసి చెక్కులు పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఏపిఎం సంపత్ ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,ఓదెల మల్లికార్జున దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉండేది ఐలయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్, డాక్టర్ దాసరి రాజయ్య, అంకం రమేష్, మాజీ వైస్ ఎంపీపీలు పిట్టల రవికుమార్ ,అంబాల కొమురయ్య, చొప్పరి రాజయ్య, రజినీకాంత్, వంగ శ్రీనివాస్ నీర్ల శ్రీనివాస్ ఆలయ కమిటీ డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, గంట రమేష్, జిలుక రవీందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సిరిసేట్టి రాహుల్ గౌడ్ రాపర్తి మల్లేష్ రాగిడి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు అధికారులు నాయకులు,పలు గ్రామాల ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ..కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముది రాజ్




ఉప్పల్ నియోజకవర్గంప్రజా గొంతుక ప్రతినిధి చిలకనగర్ డివిజన్లోతొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ నివాళి అర్పించిన జరిగినది .అనంతరం గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రివర్యులు వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారుకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి మొదలగు వారు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి...

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కొమ్మూరి





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ,గతచేర్యాల నియోజకవర్గాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని, డబ్బులు చూసి కాదు అభివృద్ధిని చూసి ఓటేయాలని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ అధ్వరంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండలంలో వివిధ గ్రామాల్లో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చెక్కులు అందించామని, బచ్చన్నపేట మండలంలో అన్ని చెరువులు గోదావరి జలాలతో నింపామని ,కరువు ప్రాంతమైన బచ్చన్నపేట ను అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నామని ప్రజలు అభివృద్ధిని చూసి రాబోయే రోజుల్లో ఓటు వేయాలని నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, జంగిటి విద్యనాథ్,నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు, హరిబాబు, కోడూరి మహాత్మచారి, పిన్నింటి నారాయణరెడ్డి, గణపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, జ్యోతి భాస్కర్, ఇరుగు ప్రకాష్, పోతుల రాములు యాదవ్, అంబాల ఆగయ్యగౌడ్, కోక్కలకొండ బాబు, మహేందర్, కర్ణాకర్, జంగిలి స్వామి, మహిళా రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు పాడిగేదె మృతి

## రైతుకు లక్ష రూపాయల నష్టం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం సదాశివపేట రోడ్డుకు రైతు చిట్టి రామచంద్ర రెడ్డి వ్యవసాయ పొలం వద్ద కట్టేసి ఉన్న పాడిగేదపై పిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. రాత్రి కట్టేసి ఉన్న గేదె ప్రొద్దున చూసేసరికి మృతి చెందడంతో రైతు కన్నీటిపర్యం అయ్యాడు. సుడితో ఉన్న పాడి గేదే మృతి చెందడంతో రైతుకు సుమారు లక్ష ఇరవై వేల రూపాయల భారీ నష్టం వాటిలిందని ప్రభుత్వం,దాతలు ఆదుకోవాలని రైతు చిట్టి రామచంద్ర రెడ్డి వేడుకున్నారు.



# రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫికి వాస్విక్ ఫౌండేషన్ సహకారం

ప్రజా గొంతుక జనగామ జిల్లా కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ కాలేజ్ లో 69 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 విభాగంలో ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను గత గురువారం రోజు నుండి వాస్విక్ ఫౌండేషన్ వారి సహకారం తో నిర్వహించడం జరుగుతుంది ఫైనల్ మ్యాచ్ ముగియడంతో విజేతలకు బహుమతులు అందివ్వడం జరిగింది.అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ విజేతలందరికీ శు భాకాంక్షలు తెలుపుతూ మీరు ఇలాగే ఉత్తమమైన ప్రతిభ కనబరుస్తూ దేశ స్థాయిలో ఆడాలని తెలిపారు అనంతరం క్రీడా నిర్వాహకులు ప్రిన్సిపల్ శ్రీనివాస్,పిడికిషన్, వేణుమాధవ్ గారు మాట్లాడుతూ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించడం జరిగింది దీనికి పూర్తిగా సహాయ సహకారాలు అందించి అలాగే ప్రతిరోజూ సుమారు 300 మంది క్రీడాకారులకి మూడు పూటల పౌష్టికాహారాన్ని మేము అడగగానే అందించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు దునుకు వేలాద్రి మరియు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి ఎన్.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్స్ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదబాంధవుడిలా ఆర్థిక సహాయం అందజేత

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో, గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు,మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.తలారి గోపయ్య 80 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, నేనున్నానని మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు అందించారు. రానున్న రోజుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తలారి నర్సింలు కొడుకు, మనుమడు సాయి నర్మెట్ట బాలరాజు, శ్రీపతి అనిల్ కుమార్ నీళ్ల పాపయ్య, కోక్కల కొండ లింగయ్య, కోక్కలకొండ సిద్దయ్య, బుడిగ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.